TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 111 | ఎడిటర్ : ఎం. రమేష్ | శుక్రవారం, మార్చి 22, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

## చంద్రబాబుతో.. జనసేనాని భేటీ

### ఎన్నికల వ్యూహంపై చర్చ!!



టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. చంద్రబాబు నివాసానికి జనసేనాని వెళ్లారు. ఇరువురు నేతలు ఎన్నికల వ్యూహంపై చర్చించారని తెలుస్తోంది. దాదాపు 75 నిమిషాల పాటు వివిధ అంశాలపై సమాలోచనలు చేశారు. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు కుదిరింది. టీడీపీ 144 స్థానాల్లో పోటీ చేయనుంది. ఇప్పటికే 128 మంది అభ్యర్థులను టీడీపీ చీఫ్ ప్రకటించారు. మరో 16 స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారని తెలుస్తోంది. జనసేన 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది. ఆ స్థానాల కేటాయింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. పవన్ కల్యాణ్ పోటీ చేసే స్థానంపై ఇప్పటికే ఉత్కంఠ వీడింది. జనసేనాని పిఠాపురం నుంచి బరిలోకి దిగనున్నారు.

- అమరావతి, పీపుల్స్ మోటివేషన్

5

## బీజేపీ ప్రభుత్వానికి బిగ్ షాక్

### మోడీ వికసిత్ భారత యాడ్‌పై నిషేధం

న్యూఢిల్లీ,మార్చి21(పీపుల్స్ మోటివేషన్) : బీజేపీ ప్రభుత్వానికి బిగ్ షాక్.. తగిలింది. వాట్సాప్, సోషల్ మీడియాలో వస్తున్న మోదీ వికసిత్ భారత్ ప్రచారాన్ని నిలిపి వేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత... కేంద్ర ప్రభుత్వం స్వయంగా వికసిత్ భారత్ ప్రచారం చేస్తుందని.. ముఖ్యంగా వాట్సాప్ ద్వారా ఈ ప్రచారం తీవ్రంగా ఉందని.. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధం అని.. వెంటనే వాట్సాప్ ప్రచారాన్ని బంద్ చేయాలని ఎలక్షన్ కమిషన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వాట్సాప్ ద్వారా బీజేపీ ప్రభుత్వం.. వికసిత్ భారత్ పేరుతో మెసేజులు పంపిస్తుంది.. వికసిత్ భారత్ గ్రూప్ ను అన్ని ఫోన్లకు పంపిస్తుంది. వారం రోజులుగా దేశంలోని ప్రతి ఒక్కరి ఫోన్ లోని వాట్సాప్ కు ఈ మెసేజ్ వస్తుంది. వికసిత్ భారత్ పేరుతో మనకు తెలియకుండానే.. మన వాట్సాప్ లోకి వస్తున్న విషయం అందరికీ తెలిసింది. వికసిత్ భారత్ వాట్సాప్ ప్రచారంలో పలు పార్టీలు ఎన్నికల సంఘానికి కంప్లయింట్ చేశాయి. విచారణలో వాస్తవం అని తేలటంతో.. 2024, మార్చి 21వ తేదీ ఈ మేరకు ఎన్నికల సంఘం.. కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర

- ఎన్నికల్లో అడ్డుకునేలా కుట్ర చర్యలు
- కాంగ్రెస్‌పై మోడీ కక్షసాధింపు చర్యలు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే దుర్మార్గం
- ఎన్నికల్లో కాంగ్రెస్ పాల్గొనకుండా చేసే యత్నం
- ఇసికి తెలిపినా చర్యలు శూన్యం
- బిజెపి ఎన్నికల బాండ్లపై విచారించాలి
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతల ఆగ్రహం

2



## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు
మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746



## నారా దేవాన్ష్ పుట్టినరోజు

### శ్రీవారిని దర్శించుకున్న కుటుంబం

తిరుమల,మార్చి21(పీపుల్స్ మోటివేషన్) : టీడీపీ అధినేత చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు.. సందర్భంగా నారా కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. నారా లోకేష్, భువనేశ్వరి, బ్రహ్మణి, దేవాన్ష్ శ్రీవారి సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజున తిరుమలలో ఒక్కరోజు అన్న వితరణకు అయ్యే ఖర్చు రూ.38 లక్షలను టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు లోకేష్ విరాళమిచ్చారు. ఉదయం అన్నప్రసాద సముదాయంలో యాత్రికులకు అల్పాహారాన్ని వడ్డించారు.

## ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం • అమరావతి • BE EDUCATED - BE EMPOWERED • A.P. OPEN SCHOOL SOCIETY

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికెట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికెట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
| --- | --- | --- |
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
| --- | --- |
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
| --- | --- |
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
| --- | --- | --- |
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

శుక్రవారం । మార్చి । 22 । 2024

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation



# లింగంపల్లిలో 10కిలోల గంజాయి పట్టివేత

**తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన పోలీసులు**

హైదరాబాద్, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :

శేరిలింగంపల్లిలో ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు భారీగా గంజాయిని పట్టుకున్నారు. ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ అధికారులు 10 కేజీల గంజాయి సీజ్ చేశారు. ఒడిస్సా నుంచి ఆంధ్ర మీదుగా హైదరాబాద్‌కు గంజాయిని పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ లో స్మగ్లింగ్ చేస్తుండగా పట్టుకున్నారు. గంజాయిని హైదరాబాద్ లో ఓ వ్యక్తి అప్పగించే ప్లాన్ చేస్తుండగా పట్టుకున్నారు. ఒడిస్సాకు చెందిన రాహుల్ అనే యువకుడిని రెడ్ హాండెడ్ గా పట్టుకున్నారు. గంజాయి చిన్న చిన్న ప్యాకెట్స్ లో ప్యాకింగ్ చేసి గచ్చిబౌలి ప్రాంతంలో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లకు, ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులకు విక్రయిస్తున్నట్టు విక్రమ్ ఒప్పుకున్నాడు. హైదరాబాద్ కు చెందిన విక్రమ్, ఒడిస్సాకు చెందిన జగన్నాథ్ బిస్వా పరారీలో ఉన్నారు. ఎన్ డిపిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. హైదరాబాద్‌లోని లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో నిందితుడు దిగగానే 10 కిలోల గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. ఒడిశా నుంచి హైదరాబాద్‌కు ఓ వ్యక్తి గంజాయి తరలిస్తున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో పోలీసులు లింగంపల్లి స్టేషన్‌కు చేరుకుని నిఘా ఉంచారు. రైలు దిగి స్టేషన్ నుంచి బయటకు వస్తున్న ఆ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. యువకుడి బ్యాగులో ఉన్న 10 కిలోల గంజాయిని సీజ్ చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# కాళేశ్వరం డిజైన్లపై ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ ఆరా

**వరుసగా రెండోరోజూ ఇంజనీర్లతో భేటీ**

హైదరాబాద్, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ రెండో రోజు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో సమావేశమైంది. ఎర్రమంజిల్‌లోని జలసౌధలో చంద్రశేఖర్ అయ్యర్ కమిటీ ఇంజినీర్లతో విడివిడిగా చర్చలు జరిపింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీ డిజైన్ల వివరాలపై ఆరా తీస్తోంది. వాటిని రూపొందించిన సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ ఇంజినీర్లతో ఇప్పటికే బుధవారం సమావేశమైంది. గురువారం కూడా ఈ భేటీ కొనసాగింది. ప్రాజెక్టు నిర్మాణంలో బాధ్యులైన ఇంజినీర్లతో విడివిడిగా సమావేశమవుతున్న చంద్రశేఖర్ అయ్యర్, సభ్యులు.. డిజైన్లకు సంబంధించిన వివరాలు తీసుకున్నారు. ఆనకట్టల నిర్వహణ బాధ్యతలు చూసే ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ విభాగం నుంచి కమిటీ సమగ్ర వివరాలు కోరింది. 2019లో సమస్యలు ఉత్పన్నమైనప్పటి నుంచి తీసుకున్న చర్యలు, చేపట్టిన తనిఖీల వివరాలు ఇవ్వాలని స్పష్టం చేసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల నిర్మాణ పనులు చేసిన గుత్తేదార్ల ప్రతినిధులతోనూ నేడు సమావేశం కానుంది. మూడు ఆనకట్టల మోడల్స్‌ను కమిటీ శుక్రవారం పరిశీలించనుంది.

# కొనసాగుతున్న బదిలీల వేటు

**అసోం, పంజాబ్‌లో పోలీస్ అధికారుల బదిలీ ఆదేశాలు జారీ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం**

న్యూఢిల్లీ, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :

సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం బదిలీల వేటు కొనసాగిస్తోంది. తాజాగా అస్సాం, పంజాబ్‌లోని జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారుల్ని బదిలీ చేసింది. ప్రముఖ రాజకీయ నాయకులతో బంధుత్వం ఉన్న అధికారులను ఆ విధుల నుంచి పక్కనపెట్టామని తెలిపింది. ఆ పోస్టులు ఐఏఎస్, ఐపీఎస్ కేడర్ అధికారులకు కేటాయించినవి కావడంతో ఈ చర్యలు తీసుకుంది. అలాగే పంజాబ్, ఒడిశా, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో నాన్ ఎన్‌కేడర్ జిల్లా మేజిస్ట్రేట్లు ఎస్పీలను ఇతర విభాగాలకు మార్చాలని ఆయా ప్రభుత్వాలకు సూచించింది. ఇటీవల పశ్చిమ్ బెంగాల్ డీజీపీతో పాటు 6 రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులను తప్పించిన సంగతి తెలిసిందే. వారితోపాటు రెండు రాష్ట్రాల్లో సాధారణ పరిపాలనశాఖ కార్యదర్శులను బదిలీ చేసింది. ఎన్నికలకు సంబంధంలేని విధులకు డీజీపీ రాజీవ్ కుమార్‌ను బదిలీ చేయాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఈసీ ఆదేశించింది. ఆయనకు జూనియర్‌గా ఉన్న అధికారిని డీజీపీగా తాత్కాలికంగా నియమించాలని సూచించింది. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, గుజరాత్, ఝార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ హోంశాఖల కార్యదర్శులపైనా ఈసీ వేటు వేసింది. వీరంతా ముఖ్యమంత్రి కార్యాలయంతోపాటు మరో చోట విధులను నిర్వర్తిస్తున్నారని పేర్కొంది. దీనివల్ల ఎన్నికల పక్రియలో పారదర్శకత, నిష్పాక్షికతకు భంగం కలుగుతుందని భావించినట్లు వెల్లడించింది. కాగా, ఏడు దశల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 19న తొలివిడత పోలింగ్ జరగనుంది.

# 23మంది వలంటీర్లపై వేటు

రాజమహేంద్రవరం, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :

తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం పరిధిలో 23 మంది వాలంటీర్లను సస్పెండ్ చేశారు. వైకాపాకు అనుకూలంగా పని చేస్తున్నారని ఇటీవల వారిపై తెదేపా నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వాలంటీర్లను సస్పెండ్ చేస్తూ రిటర్నింగ్ అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించకుండా వైకాపా నిర్వహించిన ఆత్మీయ సమావేశాల్లో పాల్గొన్న 45 మంది వాలంటీర్లను అధికారులు బుధవారం విధుల నుంచి తొలగించిన విషయం తెలిసిందే. వాలంటీర్లు ఎన్నికల పక్రియకు దూరంగా ఉండాలని ఎన్నికల సంఘం ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

# కాంగ్రెస్ ఖాతాల స్తంభన ఓ కుట్ర

- ఎన్నికల్లో అడ్డుకునేలా కుట్ర చర్యలు
- కాంగ్రెస్‌పై మోడీ కక్షసాధింపు చర్యలు
- ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసే దుర్మార్గం
- ఎన్నికల్లో కాంగ్రెస్ పాల్గొనకుండా చేసే యత్నం
- ఇసికి తెలిపినా చర్యలు శూన్యం
- బిజెపి ఎన్నికల బాండ్లపై విచారించాలి
- మీడియా సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతల ఆగ్రహం

న్యూఢిల్లీ, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :

లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కాంగ్రెస్‌ను ఇబ్బందులకు గురి చేసేందుకు కాంగ్రెస్ ఖాతాలను స్తంభింప చేశారని, ప్రధాని మోడీ ఇందుకు బాధ్యుడని కాంగ్రెస్ తీవ్రంగా ఆరోపించింది. ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌పై కక్షసాధింపు చర్యలకు దిగారని మండిపడింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, జైరామ్ రమేశ్ తదితరులు గురువారం ప్రత్యేక మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై నేతలు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఎన్డీయే సర్కారుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ పార్టీని దెబ్బతీసేందుకే ప్రధాని మోదీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని వీరంతా మండిపడ్డారు. ఎన్నికల వేళ డబ్బులేకపోవడంతో ప్రచారం చేసులేకపోతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీపై ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి పాల్పడుతున్న నేరపూరిత చర్య ఇదని మండిపడ్డారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారు. ఈ రోజుల్లో అకౌంట్లు పనిచేయకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో మీకు తెలుసు. ఎలాంటి లావాదేవీలు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్ చేయడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఖర్గేతో పాటు.. ఆ పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు మండిపడ్డారు. బీజేపీ అప్రజాస్వామిక విధానాలను అవలంబిస్తోందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు తమ పార్టీకే కాదని మొత్తం ప్రజాస్వామ్యానికే ప్రమాదకరమన్నారు. ప్రజలు పార్టీ కోసం ఇచ్చిన విరాళాలను వాడుకోకుండా చేయడం అప్రజాస్వామికమన్నారు. ఎన్నికల వేళ ప్రచారం కోసం ప్రకటనలు ఇవ్వలేకపోతున్నాం. మా నేతలను ఎక్కడికీ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలు పక్కనబెట్టండి.. కనీసం రైలు టికెట్లు కొనడానికీ మా వద్ద డబ్బుల్లేవ్ అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇది కేవలం కాంగ్రెస్ పార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడం కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమని ఆయన దుయ్యబట్టారు. ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం అనేదే లేకుండా పోయింది. అది అబద్ధంగా మారింది. దేశంలో 20శాతం ఓటర్లు మాకు మద్దతుగా ఉన్నారు. కానీ మేం రెండు రూపాయలు కూడా చెల్లించలేక పోతున్నాం. ఎన్నికల్లో పోరాడకుండా మా సామర్థ్యాన్ని అడ్డుకుంటున్నారు. దీనిపై ఈసీకి ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని కేంద్రంపై రాహుల్ మండిపడ్డారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేదన్నారు. బ్యాంకు ఖాతాలు ఫ్రీజ్ చేస్తే ఎన్నికల్లో ఎలా పోటీ చేయగలమన్నారు. ఎవరిదైనా బ్యాక్ అకౌంట్ మూసివేసినా, ఏటీఎం కార్డు పని చేయకుండా చేస్తే జీవించగలరా.. ప్రస్తుతం తాము ఎన్నికల్లో ప్రచారం చేసే పరిస్థితి లేకుండా బీజేపీ కుట్రకు పాల్పడిందన్నారు. ఎన్నికలకు 2 నెలల ముందు ఇలా చేయడం వల్ల కాంగ్రెస్‌ను ఎన్నికల్లో పోటీ చేయనివ్వకూడదనేదే బీజేపీ ఉద్దేశంగా కనిపిస్తోందని రాహుల్ ఆరోపించారు. అంతకుముందు సోనియా గాంధీ మాట్లాడుతూ ప్రధానిపై విమర్శలు గుప్పించారు. మా బ్యాంకు ఖాతాల్లోని డబ్బులను బలవంతంగా లాగేసుకుంటున్నారు. కాంగ్రెస్‌ను ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధాని మోదీ వ్యవస్థీకృతంగా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఓవైపు ఎన్నికల బాండ్ల వ్యవహారం.. మరోవైపు దేశంలోని ప్రధాన ప్రతిపక్షం ఆర్థిక లావాదేవీలపై దాడి జరుగుతోంది. ఇన్ని సవాళ్ల నడుమ ఎన్నికల్లో మేం సమర్థంగా ప్రచారం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం అని ఆమె అన్నారు. ఎలక్టోరల్ బాండ్లు తీవ్రమైన అంశమని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ తెలిపారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని, కాంగ్రెస్‌ను ఆర్థికంగా ఇబ్బందులు పెట్టే కుట్ర కనిపిస్తోందని, కేంద్రం తీరు సరిగా లేదని, కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలగించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ను బలహీనపరిచే కుట్ర చేస్తున్నారని, కాంగ్రెస్ అకౌంట్లపై ముప్పేట దాడి జరుగుతోందని, అకౌంట్లను ఫ్రీజ్ చేయడమనేది దారుణమైన విషయమని సోనియా గాంధీ మండిపడ్డారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీకి వచ్చిన ఎలక్టోరల్ బాండ్లపై దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టాలని కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ డిమాండ్ చేశారు. ఎలక్టోరల్ బాండ్స్ ద్వారా బీజేపీకి 56 శాతం నిధులు వస్తే.. కాంగ్రెస్‌కు 11 శాతం ఫండ్స్ మాత్రమే వచ్చాయన్నారు. బీజేపీకి రూ.వేల కోట్ల ఎలక్టోరల్ బాండ్లు ఎలా వచ్చాయని ఆమె ప్రశ్నించారు. ఎలక్టోరల్ బాండ్‌ల వల్ల బీజేపీ భారీగా లాభపడిందన్నారు. తాము ప్రజల నుంచి న్యాయబద్ధంగా సేకరించిన నిధులను ఐటీ ఫ్రీజ్ చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. అధికార పక్షం అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని.. దేశ చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదని మండిపడ్డారు. ఎలక్టోరల్ బాండ్ల విషయంలో జరుగుతున్న పరిణామాలు అసాధారణమైనవని, అప్రజాస్వామికమైనవని సోనియా అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ను అర్థికంగా ఇబ్బంది పెట్టే కుట్ర జరుగుతుందని సోనియా గాంధీ ఆరోపించారు. కేంద్రం తీరు సరిగ్గా లేదన్న ఆమె.. కాంగ్రెస్ అకౌంట్లపై ఫ్రీజ్ తొలిగించాలని కోరారు. కేంద్రం తీరును తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీని బలహిన పరిచే కుట్రలు జరుగుతున్నా యని చెప్పారు. నిధుల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని సోనియా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల పక్రియ పారదర్శకంగా జరగాలంటే తమ బ్యాంకు ఖాతాలను అన్‌ఫ్రీజ్ చేయాలని కోరారు. అభ్యర్థులకు ఇచ్చేందుకు డబ్బు లేదన్నారు. సమయం చూసి కాంగ్రెస్‌ను దెబ్బ తీస్తున్నారని దుయ్యబట్టారు. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా ఎవరు లబ్ది పొందారో దేశం మొత్తానికి తెలుసని మరో కాంగ్రెస్ నేత అజయ్ మాకెన్ ఆరోపించారు. ఇది అత్యంత తీవ్రమైన అంశమని అన్నారు. మోదీ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసిందని ఆరోపించారు. అధికార పార్టీ వైఖరి ఎంతో ప్రమాదకరమని అన్నారు. బీజేపీ వేల కోట్ల రూపాయిలు విరాళాలుగా తీసుకుని.. కేవలం మా బ్యాంకు ఖాతాలను ఎందుకు స్తంభింపజేసిందని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విలువలు, ఆదర్శాలకు భారత్ పేరు గాంచిందని అన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో ఎలక్టోరల్ బాండ్లకు సంబంధించిన విషయం ప్రజలకు తెలిసిందన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిష్పక్షపాతమైన ఎన్నికలు తప్పనిసరన్నారు. ప్రతి ఒక్కరికీ సమానమైన అవకాశాలు ఉండాలని ఖర్గే పేర్కొన్నారు. మోదీ పాలనలో భారతదేశ ప్రతిష్ట దిగజారు తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖాతాలను సీజ్ చేయడం ద్వారా ఎన్నికల్లో పోటీకి సంబంధించి ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింద న్నారు. ఓ రాజకీయ పార్టీ ఎన్నికల్లో పోటీ చేయకుండా అడ్డంకులు సృష్టించడం సరికాదని.. ఖర్గే అభిప్రాయపడ్డారు. ఎక్కడ చూసినా బీజేపీ ప్రకటనలే కనిపిస్తు న్నాయి. తమ బ్యాంకు ఖాతాలు స్తంభిపజేయడం వెనుక రాజకీయ కుట్ర ఉందని ఆయన ఆరోపించారు. కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అజయ్ మాకెన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం తాము ప్రచారం చేసుకోలేకపోతున్నామన్నారు. పోస్టర్లు వేయించడానికి వీలులేని పరిస్థితులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కల్పిస్తోందని విమర్శించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ప్రజలకు తమకు మద్దతు ఇవ్వాలని అజయ్ మాకెన్ కోరారు. బీజేపీతో సహా ఏ రాజకీయ పార్టీ ఆదాయపు పన్ను చెల్లించనప్పటికీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 బ్యాంకు ఖాతాలను ఎందుకు ఫ్రీజ్ చేశారని ఆయన ప్రశ్నించారు.

# హైకోర్టులో ప్రభుత్వానికి భారీ ఊరట

**గ్రూప్-1 పై స్టేను ఎత్తివేసిన హైకోర్టు తీర్పుతో ఎంపికైన ఉద్యోగులకు స్వాంతన తదుపరి విచారణ వారానికి వాయిదా**

అమరావతి, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :

హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. 2018 గ్రూప్ వన్ మెయిన్స్‌ను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. ప్రభుత్వం వేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఇప్పటి వరకు ఎంపికైన ఉద్యోగులు విధుల్లో కొనసాగుతారని స్పష్టం చేసింది. తదుపరి విచారణ వారానికి వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష రద్దుపై గురువారం ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టే విధిస్తూ.. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు యధావిధిగా కొనసాగుతారని డివిజన్ బెంచ్ ఊరట ఇచ్చింది. 2018 గ్రూప్ వన్ కింద 167 పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చింది ఏపీపీఎస్సీ. అయితే ఎంపికలో అవకతవకలు జరిగాయని, మూడుసార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు ఏపీ హైకోర్టుని ఆశ్రయించారు. మరోవైపు.. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి ఒకసారి మాత్రమే మాన్యువల్ గా మూల్యాంకన చేశామని వాదనలు వినిపించింది ఏపీపీఎస్సీ బోర్డు. ఇరువర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. మే 26, 2022న ఏపీపీఎస్సీ ప్రకటించిన ఉద్యోగుల జాబితాను తిరస్కరించింది. దీంతో.. ఆ నోటిఫికేషన్ కింద ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లలో ఆందోళన మొదలైంది. అయితే.. ఆందోళన అవసరం లేదని, అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరతామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. తీర్పుపై స్టే విధించాలని కోరింది. ఈ క్రమంలో.. మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకనం చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను డివిజన్ బెంచ్‌కు ఏపీపీఎస్సీ సమర్పించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్వర్వులపై హైకోర్టు డివిజన్ బెంచ్ క్షుణ్ణంగా విచారణ జరిపింది. న్యాయస్థానం బెంచ్‌లో సభ్యులైన జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ హరినాథ్ ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను సమగ్రంగా విన్నారు. అన్ని పరిశీలించిన మీదట సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది డివిజన్ బెంచ్. తదుపరి విచారణ వచ్చేవారానికి వాయిదా వేసింది. ఈ కేసులో తుది ఆదేశాలు వచ్చేంతవరకు ఉద్యోగులు తమ తమ ఉద్యోగాల్లో కొనసాగుతారని స్పష్టం చేసింది. దీంతో ఉద్యోగులకు ఊరట లభించినట్లయ్యింది. మరోవైపు సింగిల్ బెంచ్ తీర్పు ఇవ్వగానే దానికి నానా వక్రభాష్యాలు జోడించి తప్పుడు ప్రచారానికి దిగింది హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్తర్వులతో అసత్య ప్రచారాలకు ఫుల్‌స్టాప్ పడ్డట్టయింది. 2018 గ్రూప్-1 కింద 167 పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చింది. అయితే ఎంపికలో అవకతవకలు జరిగాయని, మూడు సార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. మరోవైపు హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి ఒకేసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేశామని ఏపీపీఎస్సీ బోర్డు వాదనలు వినిపించింది. ఇరు వర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో ఆ నోటిఫికేషన్ కింద ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వారిలో ఆందోళన మొదలైంది. ఆందోళన అవసరం లేదని, అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరుతామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. తీర్పుపై స్టే విధించాలని కోరింది. ఈ క్రమంలో మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకనం చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను డివిజన్ బెంచ్‌కు ఏపీపీఎస్సీ సమర్పించింది. వాటిని పరిశీలించిన డివిజన్ బెంచ్.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టే విధించింది. తదుపరి విచారణను మార్చి 27కి వాయిదా వేసింది. ఏపీలో 167 గ్రూప్-1 పోస్టుల భర్తీకి సంబంధించి 2018 మే 26న ఏపీపీఎస్సీ స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షకు మొత్తం 1,14,473 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 80250 మంది అభ్యర్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారు. వీరిలో పేపర్-1 (జనరల్ స్టడీస్) పరీక్షకు 59,697 మంది అభ్యర్థులు; పేపర్-2 (జనరల్ ఆప్టిట్యూడ్) పరీక్షకు 59,200 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో మొత్తం 8,351 మంది అభ్యర్థులు ప్రధాన పరీక్షకు అర్హత సాధించారు. డిసెంబర్ 12 నుంచి 23 వరకు 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షలను నిర్వహించింది. వీటి ఫలితాలను వెల్లడించి, ఇంటర్వ్యూలు నిర్వహించి అభ్యర్థులను ఎంపిక చేసింది. హైకోర్టు తాజా ఆదేశాలతో అభ్యర్థులకి కూడా ఊరట లభించినట్లైంది.

# కొడాలి నాని, వల్లభనేని వంశీతో సంబంధం లేదు

- టిడిపి టిక్కెట్ ఇస్తుందని నమ్ముతున్నా: బోడే ప్రసాద్

విజయవాడ, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :

కొడాలి నాని, వల్లభనేని వంశీతో తనకు ఎటువంటి సంబంధాలు లేవని బోడే ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీడీపీ టికెట్ నాకే వస్తుందని నమ్ముతున్నానని.. అధిష్టానం తీసుకునే నిర్ణయం బట్టి నేను పోటీ చేసే విషయం ఆధారపడి ఉంటుందని తెలిపారు. బాధలో నేను ఏమన్నా మాట్లాడి ఉంటే అధిష్టానాన్ని క్షమాపణలు కోరుతున్నాను.. నాకంటే బెటర్ అభ్యర్థి దొరుకుతారని పార్టీ ఐవిఆర్ఎస్ సర్వే చేస్తున్నారని భావిస్తున్నానని పేర్కొన్నారు. ఖచ్చితంగా టికెట్ నాకే ప్రకటిస్తారని నా నమ్మకం.. అన్నం తినేవాడు ఎవరైనా వైసీపీలో చేరతారా అని వంశీ అన్నాడని గుర్తు చేశారు. నేను వంశీతో మాట్లాడటం కలవటం జరగలేదు.. ఇది జరిగిందని ఎవరైనా చెబితే దమ్ముంటే వాళ్ళు నిరూపించాలని సవాల్ చేశారు. కొడాలి నాని, వల్లభనేని వంశీతో నాకు ఎటువంటి సంబంధాలు లేవు.. పట్టాభిపై, పార్టీ కార్యాలయంపై దాడి ప్రయత్నాలు చేస్తున్నారని ముందే చెప్పానన్నారు. నాకు వంశీ, కొడాలితో సత్సంబంధాలు ఉంటే నేను ఎందుకు చెబుతానని ప్రశ్నించారు.

# వైసిపి పార్టీని వీడి టిడిపి గూటికి చేరిక



**నంద్యాల/ రుద్రవరం, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

మండల కేంద్రంలోని రుద్రవరం మండలం మాచినేనిపల్లెపల్లి గ్రామానికి చెందిన సంగ శ్రీనివాసులు, నందిపాటి మాన్యాలు, కేడం చిన్న పుల్లయ్య, కేడం సురేంద్ర, గమతం నరసింహ (డ్రైవర్), గమతం సుబ్బయ్య, గమతం శ్రీను, వీరితో పాటు సుమారుగా 25 కుటుంబాలు వైసిపి నుండి టిడిపిలోకి చేరిక. వీరిని మాజీ మంత్రివర్యులు భూమా అఖిలప్రియ, యువ నాయకుడు విక్యాత్ రెడ్డి, భార్గవ్ రామ్ నాయుడు పార్టీ కండువా కప్పి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు.వీరితో పాటు మండల కన్వీనర్ ఎల్వి రంగనాయకులు, పెద్ద కంబలూరు ప్రతాపరెడ్డి, సన్నులరామ్నాథ్ రెడ్డి, జంగావెంకటేష్ రెడ్డి,తాలూకా ఐటీడీపీ వైస్ ప్రసిడెంట్ గుర్రప్ప, వార్డ్ మెంబెర్ దస్తగిరి టిడిపి నాయకులు కార్యకర్తలు పాలొగొన్నారు.

## మార్చి 21 ప్రపంచ అటవీ దినోత్సవం




**నంద్యాల/రుద్రవరం, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

రుద్రవరం అటవీ క్షేత్రాధికారి కార్యాలయంలో నిర్వహించిన వేడుకలలో భాగంగా కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ శ్రీపతి నాయుడు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన్యప్రాణులను, అడవులను సంరక్షించుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా గుర్తు చేశారు. భూతలం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ప్రతి ఒక్కరూ వారికి సంబంధించిన పరిసరాల ఆవరణంలో మొక్కలు నాటాలన్నారు. అలాగే చెట్లు నరకడం, తగలబెట్టడం, వన్య ప్రాణులకు హాని కలిగించడం లాంటివి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వన్య ప్రాణుల సంరక్షణకు ఎగువ అహోబిలంలో బేస్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం అహోబిలం క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నందున పాములేటయ్య క్షేత్రం వెళ్లే భక్తులు అప్రవత్తంగా ఉండాలని సూచించారు. బేస్ క్యాంపుల వద్ద కేవలం ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ నాగరాజు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్స్ రామకృష్ణ, నరసింహారెడ్డి, మహబూబ్ ఖాన్ (డాగ్ స్క్వాడ్), నాగేంద్రయ్య సురేంద్ర గౌడ్, మేస్త్రీలు నరసింహ, కిట్టు, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పప్పు రామాచార్యులు 52వ వర్ధంతి

- శ్రీసాధన పత్రిక వ్యవస్థాపకులు
- శ్రీబాగ్ ఒప్పందం సృష్టికర్త

ఆర్ వి ఎస్ సీమకృష్ణ



**కర్నూలు, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు పట్టణంలోని బిర్లా కాంపౌండ్ లో రాయలసీమ విద్యార్థి సమైక్య కార్యాలయంలో రాయలసీమ ఉద్యమకారులు ఆధ్వర్యంలో గురువారం పప్పూరి రామాచార్యులు 52వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ వి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సీమకృష్ణ మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం సృష్టికర్త, శ్రీ సాధన పత్రిక వ్యవస్థాపకులు కీర్తిశేషులు పప్పురి రామాచార్యులు రాయలసీమకు ఎనలేని కృషి చేశారని అన్నారు. 1926 ఆగస్టు 14న శ్రీ సాధన పత్రిక స్థాపించారు. 1928 నంద్యాలలో జరిగిన దత్తత మండలాలు సభలో ఆర్ట్స్ కళాశాల తెలుగు అధ్యాపకులు చిలుకూరి నారాయణరావు ఆ సభలో దత్తత మండలాలు పిలవబడుతున్న ప్రాంతానికి రాయలసీమగా నామకరం చేశారు. రాయలసీమ పదాన్ని విస్తృతంగా శ్రీ సాధన పత్రిక ట్యాగ్లైన్ గా వాయిస్ ఆఫ్ ది రాయలసీమగా మార్చుకొని ఆ పేరును రాయలసీమ వ్యాప్తంగా ప్రచారం చేశారు. అదేవిధంగా శ్రీ బాగ్ ఒప్పందం ఏర్పడడానికి ప్రధాన కారకులు అయ్యారు. అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదువుతూ వదరబోతు అనే కరపత్రాలు రాస్తూ విద్యార్థులలో చైతన్యపరిచే వారిని అన్నారు. అదేవిధంగా రాయలసీమకు ఎనలేని కృషి చేసిన పప్పు రామాచార్యులు జయంతి వర్ధంతి సభలను ప్రభుత్వమే నిర్వహించాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భూషణ్, గణేష్ ఉదయ్, షేక్షా, దస్తగిరి పాల్గొన్నారు.

## పులికొండ రంగనాథ స్వామి తిరుణాల సందర్భంగా క్రికెట్ పోటీలు



**దేవనకొండ, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

పులికొండ రంగనాథ స్వామి తిరుణాల సందర్భంగా పులికొండ గ్రామంలో క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. పోటీలో పాల్గొన్న జట్లకు బహుమతులు మొదటి బహుమతి 20,000/- రెండవ బహుమతి 10,000/- ఇవ్వడం జరుగుతుందని ఆ గ్రామ ప్రజలు తెలియజేయడం జరిగినది ఈ పోటీలలో అనేక క్రికెట్ జట్లు పాల్గొనడం జరిగినది. క్రికెట్ పోటీలు నిర్వహించిన తర్వాత జట్లను ఎంపిక చేశారు. మొదటి బహుమతి వెలమకూరు జట్టుకు, రెండో బహుమతి పులికొండ జట్టుకు ప్రధానం ప్రధానం చేయడం జరిగింది. ఎంపిక చేసిన జట్లను గ్రామాల పెద్దల సమక్షంలో బహుమతులు ప్రధానం చేసి అభినందించారు.

## స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ పాల్గొన్న డోన్ మున్సిపాలిటీ కమిషనర్ జయరాం



**డోన్, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

పట్టణంలోని కొండపేట-4, కొండపేట -3 మరియు దొరపల్లి సచివాలయం కు సంబందించిన ఎలక్షన్ వార్డ్ 14 నందు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో శానిటేషన్ సంబంధించి దోమల లార్వా నియంత్రణకు రైల్వే రన్నింగ్ రూమ్ దెగ్గర ఉంటువంటి కుంటలో ఆయిల్ బాల్స్ వేయడం జరిగినది. అదేవిధంగా విధుల్లో లైట్స్ సరిగా వెలగడం లేదు వాటిని సరిచేసుకోమని సిబ్బందికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఏ.ఈ సురేష్ శానిటరీ ఇన్స్పెక్టర్ మహబూబ్ బాషా అదేవిధంగా 8వ,9వ మరియు 10వ సచివాలయం సిబ్బంది వార్డ్ అడ్మిన్, వార్డ్ ప్లానింగ్ సెక్రటరీ, వార్డ్ అమ్మినిటీ సెక్రటరీ మరియు వార్డ్ శానిటేషన్ సెక్రటరీ పాల్గొనడం జరిగింది.

## కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిని ఆదరించండి



**బేతంచర్ల, మార్చి21 (పీపుల్స్ మోటివేషన్) :**

డోను టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేంద్ర మాజీ మంత్రివర్యులు కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డిని ఆదరించండని కూతురు కోట్ల చిత్రమ్మ కోరారు. గురువారం పట్టణంలోని 7వార్డు, కోటపేట కాలనీలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహా శక్తి పథకం కింద నెలకు1500 వెలు,రైతులకు ఏడాదికి 20 వేలు,తల్లికి వందనం15 వేలు,దీప పథకం కింద ఏడాదికి 3సిలిండర్లు, బీసీల రక్షణ చట్టం, నిరుద్యోగ భృతి 3 వేలు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇంటింటికి మంచినీరు కలిపిస్తామని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగ పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర్ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,మండల సీనియర్ నాయకులు భీమేశ్వర్ రెడ్డి, జాక్రిలబేగ్, తిరుమలేష్ చౌదరి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీందర్ నాయక్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజ్, రూబెన్, కౌన్సిలర్ అంజి, సర్పంచులు శ్రీనివాసులు, నాగరాజు, మోహన్ గౌడ్, దస్తగిరి, జనసేన నాయకులు చల్లా మద్దిలేటి స్వామి, నాగరాజు, రామకృష్ణ, రవి, మధు, తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర సాయుధ బలగాలతో కవాతు



**బేతంచర్ల, మార్చి21 (పీపుల్స్ మోటివేషన్):-**

సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి ఆదేశాల మేరకు డోన్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి సూచనల మేరకు సీఐ ప్రియతమ్ రెడ్డి, ఎస్సై శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం కేంద్ర సాయుధ బలగాలు పోలీస్ సిబ్బందితో పట్టణంలోని ప్రధాన రహదారులు, అంగళ్ళ బజారు, కోటపేట, అమ్మవారిశాల, సత్రం, కొత్త బస్టాండ్, సబ్ రిజిస్టర్ ఆఫీస్, శ్రీనగర్ కాలనీల వీధుల గుండా పోలీసులు కావత్ నిర్వహించారు. పట్టణంలో గ్రామాలలో శాంతియుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పార్టీ నూతన కార్యాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి



**వెల్దుర్తి, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):**

వెల్దుర్తి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి పక్కన డోన్ రోడ్డులో ఉన్న భరత్ రెడ్డి కాంప్లెక్స్ లో ఈరోజు ఉదయం వైఎస్ఆర్ పార్టీ కార్యాలయాన్ని, నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రారంభించారు. ముందుగా వెల్దుర్తి మండల పరిషత్ కార్యాలయం నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి పాత బస్టాండ్ మీదుగా పార్టీ కార్యాలయం వరకు ఎమ్మెల్యే ర్యాలీగా వచ్చి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోవు ఎన్నికలకు తాము సర్వసిద్ధంగా ఉన్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వైఎస్ఆర్సిపిని గెలిపించాలన్న తపనతో ఉన్నారన్నారని ప్రతిపక్ష నాయకుల కుయుక్తులు కల్లబొల్లి రాజకీయాలు పటాపంచలు చేసి రాబోవు ఎన్నికలలో కచ్చితంగా మెజార్టీ సాధిస్తామన్నారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపామని ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాల అందించామని ఓటు అడిగే హక్కు తమకు మాత్రమే ఉందని అన్నారు. రాబోవు ఎన్నికల్లో మళ్లీ ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవి ని, సీఎంగా మళ్ళీ జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకుంటామని తాము సిద్ధంగా ఉన్నామని పార్టీ నాయకులు కార్యకర్తలు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల కన్వీనర్ రవిరెడ్డి, జెడ్పిటిసి సుంకన్న, సచివాలయ కన్వీనర్ సమీర్ కుమార్ రెడ్డి, అశోక్ రెడ్డి, మాధవ్ స్వామి, శరభారెడ్డి, క్రిష్ణగిరి మండల ఎంపీపీ వెంకట్రామిరెడ్డి మరియు గ్రామ సర్పంచులు నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఎబివిపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం






**నందికొట్కూరు, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు పట్టణంలో విజ్ఞాన్ కళాశాలలో ఏబీవీపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ఎంసెట్ కోచింగ్ ని విజయ వాణి స్కూల్ కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, రాష్ట్ర సంఘటన కార్యదర్శి సుమన్, యుగేందర్ హరి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల దృష్టిలో ఉంచుకొని ఎంసెట్ కోచింగ్ ఏర్పాటు చేయడం ఆనందకర విషయమని, విద్యార్థి విద్యార్థినీలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రసాద్ మాట్లాడుతూ.. ఇటువంటి సేవా కార్యక్రమాలు పేద విద్యార్థులకు కోసం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా ఇకముందు కూడా మంచి నైపుణ్యం కలిగినటువంటి విద్యార్థులకు సేవ చేయాలని వారు కోరుకున్నారు. ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుమన్ మాట్లాడుతూ.. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949లో స్థాపించబడి. ఈరోజు ప్రపంచంలోనే అతిపెద్ద విద్యార్థి సంఘం విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తుందని అంతేకాకుండా విద్యార్థి పరిషత్ విద్యార్థి సంఘం మాత్రమే కాదు సేవా సంఘం కూడా అని వారు తెలియజేశారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క జిల్లాల్లో ఉచిత పాలిటెక్నిక్, ఎంసెట్, స్పోకెన్ ఇంగ్లీష్ మరెన్నో శిక్షణ తరగతులు ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలియచేశారు. నిరంతరం విద్యార్థుల పక్షాన నిలబడి పోరాడేటువంటి ఏబీవీపీ అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలు కూడా నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. విద్యార్థి పరిషత్ నిరంతరం విద్యార్థుల్లో దేశభక్తి నింపడం కోసం దేశాన్ని ప్రపంచంలో విశ్వ గురు స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తుందని దీనికోసం యువశక్తిని తయారు చేయడం కోసంగా దేశంలో పనిచేస్తుందని వారు అభివర్ణించారు. ఈ యొక్క ఉచిత ఎంసెట్ శిక్షణ తరగతులను ప్రతి ఒక్క పేద విద్యార్థి సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యుగంధర్, హరి, శ్రీను దను, ఈశ్వర్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## 22న హెూరాహెూరీగా బండలాగుడు పోటీలు



**నందికొట్కూరు, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

మండలం కొణిదెల గ్రామంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి తిరుణాల సందర్భంగా హై స్కూల్ గ్రౌండ్ లో శుక్రవారం 6 పల్లవి భాగం బండలాగుడు పోటీలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ పోటీలో గెలుపొందిన వృషభ రాజుల యజమానులకు వరుసగా రూ .60000 వేలు, రూ. 40 వేలు, రూ. 30000 వేలు, రూ.20000, రూ.10500, రూ.5000 చొప్పున దాతల సహాయంతో బహుమతులు ప్రధానం చేస్తామని వారు తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి పాల్గొంటారని వారు తెలియజేశారు. మొదటి బహుమతి 60 వేల రూపాయలు దాత బి.కే సింగ్ అగ్రసేని చిట్ ఫండ్స్ మరియు బిల్డర్స్ కర్నూల్. రెండవ బహుమతి 40 వేల రూపాయలు దాత కొణిదెల నాగటూరు, ట్రాక్టర్స్ అసోసియేషన్ వారు. మూడో బహుమతి దాత 30 వేల రూపాయలు కొణిదెల పోలీసు యంత్రాంగం. నాలుగో బహుమతి దాత 20 వేల రూపాయలు కురువ రాంబాబు అకౌంటెంట్ హైదరాబాద్. ఐదవ బహుమతి దాత 10500 రూపాయలు తిరుపాటి ఓబులయ్య జ్ఞాపకార్థంతో వారి కుమారులు. ఆరో బహుమతి దాత 5 వేల రూపాయలు గంగపుత్ర సంఘం కొణిదెల. బండదాత కొంగర చిన్న ఎల్లన్న కుమారుడు కృష్ణ. ఎంట్రీ ఫీజు 500 రూపాయలు, తుది నిర్ణయం గ్రామ పెద్దలదే.

## నేటి నుంచి ఘనంగా ఉరుసు ఉత్సవాలు ప్రారంభం



**దేవనకొండ, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

దేవనకొండ మండల కేంద్రంలో శ్రీ దిగంబరి దీవాని ముగితాత వారి 39వ ఉరుసు మహెూత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి ఇందులో భాగంగా ఈనెల 21 న గందోత్సవము మరియు 22వ తేదీన ఉరుసు సందర్భంగా దర్గా కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఫాతేహాలు సమర్పిస్తారు దీనితోపాటు 23వ తేదీన జిహారత్ ఫతేహాలు ఉరుసు ముగుస్తుంది ఉరుసును తిలకించడానికి నగరవాసులే కాకుండా కర్ణాటక తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఫాతేహాలు సమర్పిస్తారు ఉరుసు ఉత్సవాల సందర్భంగా నాటకాలు కోలాటాలు చెక్కభజన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు దర్గా కమిటీ ఆధ్వర్యంలో వేసవి కాలం కావడంతో చలువ కేంద్రము భోజన సదుపాయా తదితర సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

## టిడిపి జనసేన, బిజెపి పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం




**కర్నూలు/పాణ్యం, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

పాణ్యం నియోజకవర్గం గౌరు దంపతుల స్వగృహం మాధవి నగర్ నందు టిడిపి జనసేన బిజెపి పార్టీ మండల స్థాయి విస్తృత సమావేశం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గౌరి చరితా రెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి ప్రజలే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో బుద్ధి చెప్తారని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ టిడిపి నాయకులు గౌరు వెంకట్ రెడ్డి, జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు చింత సురేష్, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు తారకేశ్వరారెడ్డి పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహ స్వామి పల్లకిని మోసిన గూడూరు సంజీవ రాయుడు





- **అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని స్వామీ వారిని వేడుకున్న గూడూరు సంజీవ రాయుడు**
- **సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ సూచన మేరకు మొక్కల నాటింపు**

**ఆళ్లగడ్డ, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆళ్లగడ్డ మండల పరిధిలోని అహెూబిలంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్ష్మీ నరసింహ స్వామి పల్లకిని గురువారం టిడిపి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవ రాయుడు మోశారు. అనంతరం ఇంటి వద్దకు విచ్చేసిన లక్ష్మీనరసింహస్వామి మోహిని అలంకారంలో ఉన్న స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో అష్ట ఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన స్వామి వారిని కోరారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదానం సత్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాయల్ కాప్స్ రాష్ట్ర గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవరాయుడు, రాయల్ కాప్స్ ఆంధ్ర తెలంగాణ యువ పొలిటికల్ ప్రెసిడెంట్ అంగం శివ రాయల్(జర్నలిస్ట్), తుమ్మల నవకాంత్ (సాఫ్ట్ వేర్), రాయల్ కాప్స్ మండల అధ్యక్షులు బండి రామచంద్రుడు మాట్లాడుతూ ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా జీవకోటికి ఆశ్రయమిచ్చే అడవులు మనకు ఆక్సిజన్ అందించే అడవులను రక్షించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదని, భక్తులను రక్షించే వారు నరసింహస్వామి అని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అహెూబిలానికి లక్షల మంది భక్తులు వస్తూపోతూ ఉంటారన్నారు. అలాగే అటవీ దినోత్సవం సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రంలో చుట్టూ సత్రం అధ్యక్షులు శెట్టి విజయ్ కుమార్ ఆదేశాల మేరకు వందల మొక్కలను నాటించడం

## కర్ణాటక అక్రమ మద్యం సీజ్ : సిఐ జయనాథ్ రెడ్డి





**డోన్, మార్చి 20 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల సెబ్ అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు సెబ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సెబ్ సీఐ జయనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఇంద్రానగర్ కు చెందిన ఈడిగ ఈశ్వర్ గౌడ్, స్కార్పియో ను ఐటిఐ సమీపమున ఆపి సోదాలు చేయగా కర్ణాటక చెందిన 32 బాక్సులు 372 టెట్రా ప్యాకెట్స్ దీని విలువ సుమారు 2 లక్షల 50 వేలు రూపాయలు మరియు స్కార్పియో కార్ స్వాధీనం చేసుకోవడం జరిగింది. అలాగే ఈశ్వర్ గౌడ్ ని కర్ణాటక మద్యం ఎక్కడినుండి తీసుకొని వస్తున్నావ్ అని ప్రశ్నించగా అతను రాయచూరు నుంచి తీసుకు వస్తున్నామని తెలియజేశాడు. అతని ఇంటిని సోదా చేయగా ఇంటిలో తన అమ్మ ఈడిగ యశోద, ఇంటి దగ్గర అమ్ముచుండగా రెండు బాక్సులు స్వాధీన పరచుకొని మహిళను అరెస్టు చేసి ఇద్దరిని కోర్టుకు హాజరు పరచి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలియజేశారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

శుక్రవారం । మార్చి । 22 । 2024

జనరల్ న్యూస్ 05

# గడపగడప కార్యక్రమంలో పర్యటించిన దార సుధీర్





**నందికొట్కూరు, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

నందికొట్కూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారసుధీర్ ఈ రోజు కొత్తపల్లె మండలం ముసలమడుగు గ్రామం, పాత మాడుగుల గ్రామాలలో గడపగడపకు తిరిగుతూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. 2024 సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీకి మంచి మెజార్టీతో గెలిపించి జగనన్నను ముఖ్యమంత్రి గా గెలిపించుకోవాలని కోరారు.

## చంద్రబాబుతో జనసేనాని భేటీ..

### ఎన్నికల వ్యూహంపై చర్చ!!

**అమరావతి, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. చంద్రబాబు నివాసానికి జనసేనాని వెళ్లారు. ఇరువురు నేతలు ఎన్నికల వ్యూహంపై చర్చించారని తెలుస్తోంది. దాదాపు 75 నిమిషాల పాటు వివిధ అంశాలపై సమాలోచనలు చేశారు. ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ మధ్య పొత్తు కుదిరింది. టీడీపీ 144 స్థానాల్లో పోటీ చేయనుంది. ఇప్పటికే 128 మంది అభ్యర్థులను టీడీపీ చీఫ్ ప్రకటించారు. మరో 16 స్థానాలకు అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటీ అయ్యారని తెలుస్తోంది. జనసేన 21 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది. ఆ స్థానాల కేటాయింపు ప్రక్రియ కొలిక్కి వచ్చింది. పవన్ కల్యాణ్ పోటీ చేసే స్థానంపై ఇప్పటికే ఉత్కంఠ వీడింది. జనసేనాని పిఠాపురం నుంచి బరిలోకి దిగనున్నారు. అక్కడ టీడీపీ టిక్కెట్ ఆశించిన వర్మ తొలుత అసమ్మతి గళం వినిపించారు. అయితే టీడీపీ అధినేత చంద్రబాబు పిలిచి మాట్లాడిన తర్వాత చల్లబడ్డారు. జనసేనకు రెండు ఎంపీ స్థానాలను చంద్రబాబు కేటాయించారు. ఇప్పటికే కాకినాడ అభ్యర్థిగా ఉదయ్ శ్రీనివాస్ పేరును పవన్ కల్యాణ్ ప్రకటించారు. జనసేనకు మచిలీపట్నం కూడా ఇచ్చారు. ఇక్కడ అభ్యర్థిని పవన్ కల్యాణ్ ఇంకా ప్రకటించాల్సి ఉంది. మరోవైపు బీజేపీ 10 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేయనుంది. అలాగే 6 లోక్ సభ నియోజకవర్గాల్లో బరిలోకి దిగనుంది. టీడీపీ 17 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తుంది. ఎంపీ స్థానాలకు ఇంకా అభ్యర్థులను చంద్రబాబు ప్రకటించలేదు. ఇప్పటికే వైసీపీ 175 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించింది. 24 మంది ఎంపీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసింది. ఒక్క అనకాపల్లి స్థానాన్ని వైసీపీ అధ్యక్షుడు జగన్ పెండింగ్ లో పెట్టారు. ఇప్పుడు ముఖ్యంగా టీడీపీ, జనసేన, బీజేపీ ఎంపీ అభ్యర్థులపై పూర్తిగా స్పష్టత రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే చంద్రబాబుతో పవన్ కల్యాణ్ భేటికి ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ప్రచారంపైనా ఇరువురు నేతలు చర్చించారని తెలుస్తోంది.

## రాజకీయ హత్యలపై ఇసి సీరియస్

### మూడు జిల్లాల ఎస్పీలను పిలిచి మాట్లాడిన మీనా
### తగిన వివరణ ఇవ్వాలని ఆదేశాలు

**అమరావతి, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :**

గిద్దలూరు, ఆళ్లగడ్డ నియోజకవర్గాల్లో జరిగిన రాజకీయ హత్యలు, మాచర్లలో వాహనం తగలబెట్టిన ఘటనలను ఈసీ సీరియస్‌గా తీసుకుంది. ఈ మూడు హింసాత్మక ఘటనలపై ప్రకాశం, పల్నాడు, నంద్యాల జిల్లాల ఎస్పీలు పరమేశ్వర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, కె.రఘువీరారెడ్డిల నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్‌కుమార్ మీనా వివరణ తీసుకున్నారు. ముగ్గురు ఎస్పీలు గురువాం సీఈవో మీనా ఎదుట హాజరుకాగా.. ఒక్కొక్కరితో విడివిడిగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. శాంతిభద్రతలు కాపాడే విషయంలో ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించారని సూటిగానే ప్రశ్నించినట్లు సమాచారం. రాజకీయ హత్యల దాకా పరిస్థితులు దిగజారే వరకు ఎందుకు వేచి చూడాల్సి వచ్చిందని ఎస్పీలను ప్రశ్నించారు. మాచర్ల నియోజకవర్గం చాలా కాలంగా సున్నిత ప్రాంతాల జాబితాలో ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేశారని పల్నాడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని నిలదీశారు. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత హెచ్చరికలు జారీ చేసినా ఎందుకు నిర్లక్ష్యం చేశారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో నేరుగా ఈసీ నిఘా పెట్టిందన్నారు. ముగ్గురు ఎస్పీలు ఇచ్చిన వివరణల నివేదికలను సీఈవో కేంద్ర ఎన్నికల సంఘానికి పంపనున్నారు.

## ప్రధాని మోడీ సభలో భద్రతా వైఫల్యం

**న్యూఢిల్లీ, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాల్గొన్న సభలో భద్రతా వైఫల్యంపై కేంద్ర ఎన్నికల సంఘం సీరియస్ అయింది. దీనిపై నివేదిక ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాను కోరింది. త్వరగా విచారణ పూర్తిచేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 17న చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో భాజపా, తెదేపా, జనసేన కూటమి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రజాగళం' సభలో ప్రధాని మోదీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.

## ఈ నెల 23న జర్నలిస్ట్ డిమాండ్స్ డేను విజయవంతం చేద్దాం

**పెబ్బేరు, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

వనపర్తి జర్నలిస్టుల సంక్షేమాన్ని విస్మరిస్తూ, మీడియా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, షహీద్ భగత్ సింగ్ వర్ధంతి రోజైన ఈ నెల 23న దేశ వ్యాప్తంగా ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్(ఐజేయు) ఇచ్చిన, జర్నలిస్ట్ డిమాండ్స్ డే,పిలుపును రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ జిల్లా కేంద్రాల్లో విజయవంతంగా నిర్వహించాలని, టీయూడబ్ల్యూజే రాష్ట్ర శాఖ తెలిపారు. 23 శనివారం నాడు వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా లో ఉదయం 9.30 గంటలకు నిరసన కార్యక్రమం ఉంటుంది కావున జిల్లా కేంద్రంలోని జర్నలిస్టులతో పాటు అన్ని మండలాల్లో ని జర్నలిస్టులు అందరూ సకాలంలో జిల్లా కేంద్రానికి రాగలరని విజ్ఞప్తి,అనంతరం జిల్లాలో ప్రధాన రాజకీయ పార్టీల బాధ్యులకు, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు వినతి పత్రాలను అందించాల ని, అధ్యక్షులు,జి మధు గౌడు,ప్రధాన కార్యదర్శులు డి మాధవరావు,సకాలంలో హాజరు కావాలని కొరడమైనది.

## బ్రెజిల్ నుంచి విశాఖకు డ్రగ్స్

### భారీ నౌకలో 25వేల కిలోల డ్రగ్స్ స్వాధీనం

**విశాఖపట్టణం, మార్చి21(పీపుల్స్ మోటివేషన్) :**

బ్రెజిల్ నుంచి విశాఖ సీ పోర్టుకు వచ్చిన ఓ భారీ నౌకలో ఉన్న సరుకును చూసి సీబీఐ అధికారులకు మైండ్ బ్లాంక్ అయింది. ఏకంగా పాతిక వేల కేజీల డ్రగ్స్‌ను దేశంలోకి డంప్ చేసేందుకు ప్రయత్నించారు. ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ స్వాధీనం చేసుకోవడం ఇదే మొదటి సారి. అంతర్జాతీయ స్థాయిలో డ్రగ్స్ ముఠాల్ని పట్టుకోవడానికి.. ఈ రాకెట్ ను చేధించడానికి ఆపరేషన్ గరుడ ను సీబీఐ నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా నిఘా పెట్టినప్పుడు విశాఖ పోర్టుకు పెద్ద ఎత్తున డ్రగ్స్ పంపిస్తున్నట్లుగా సమాచారం తెలిసింది. దీంతో నిఘా పెట్టిన సీబీఐ అధికారులు షిప్ వైజాగ్ పోర్టుకు రాగానే పట్టుకున్నారు. డ్రగ్స్ కంటెయినర్‌ను బ్రెజిల్ లోని శాంటోస్ పోర్టులో బుక్ చేసుకున్నారు. విశాఖ పట్నంలో డెలివరీ ఇచ్చేలా ఈ బుకింగ్ జరిగింది. విశాఖపట్నంలోని ఓ ప్రైవేటు కంపెనీ ఈ కన్‌సైన్ మెంట్ అందుకోవాల్సి ఉంది. బీర్‌ను తయారు చేయడానికి ఉపయోగించే కొన్ని రకాల గింజలను ఎగుమతి చేసినట్లుగా పత్రాలు సృష్టించారు. ఒక్కో బ్యాగులో ఇరవై ఐదు కేజీల చొప్పున మొత్తం వెయ్యి బ్యాగుల్లో ఇరవై ఐదు వేల కేజీల సరుకును పంపినట్లుగా పత్రాల్లో ఉంది. నార్కోటిక్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు.. ఈ సరుకును స్వాధీనం చేసుకున్నారు. ఇందులో బీరు తయారు చేసే గింజలతో పాటు పెద్ద ఎత్తున ఇతర డ్రగ్స్ పదార్థాలును కూడా సరఫరా చేసినట్లుగా గుర్తించారు. మొత్తం కన్ సైన్ మెంట్ ను సీబీఐ అధికారులు సీజన్ చేశారు. కేసు నమోదు చేశారు. సరుకును తెప్పించుకున్న వారిపైనా.. ఈ స్మగ్లింగ్ లో భాగం అయి గుర్తు తెలియని వ్యక్తులపైనా కేసులు పెట్టారు. ఈ ఆపరేషన్ గరుడ ద్వారా అంతర్జాతీయ డ్రగ్ రాకెట్‌ను ..ముఖ్యంగా పోర్టుల ద్వారా డ్రగ్స్ రవాణా చేస్తున్న వారిని పట్టుకున్నట్లుగా సీబీఐ చెబుతోంది. ఇతర పదార్థాలతో కలిసి ఎవరికీ అనుమానం రాకుండా డ్రగ్స్ సరఫరా చేస్తూ.. ఈ అంతర్జాతీయ ముఠా ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ సరఫరా చేస్తోంది. ఇంటర్ పోల్ అందించిన సమాచారంతో సీబీఐ.. ఇలాంటి తఆపరేషన్లను తరచూ నిర్వహిస్తోంది. అంతర్జాతీయ స్థాయిలో ఇలాంటి ముఠాల ఆట కట్టించడానికి ఎప్పుడూ ప్రత్నిస్తోంది. ఈ కేసుకు సంబంధించిన దర్యాప్తు కొనసాగుతోంది. కీలకమైన విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. విశాఖ పోర్టులో గతంలో డ్రగ్స్ ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ లభించలేదు. మొదటి సారి దొరికాయా లేకపోతే.. ఇంతకు ముంద విశాఖ పోర్టు ద్వారా సిటీలోకి ఏమైనా డ్రగ్స్ వచ్చేశాయా అన్నదానిపై వివరాలు బయటకు రావాల్సి ఉంది. ఇప్పటికే గంజాయి .. విశాఖ మన్యం ప్రాంతం నుంచి దేశవ్యాప్తంగా సరఫరా అవుతోందన్న విమర్శలు ఎదుర్కొంటోంది. ఇప్పుడు ఏకంగా బ్రెజిల్ నుంచి వేల కిలోల డ్రగ్స్ నేరుగా విశాఖకే దిగుమతి కావడం.. సంచలనం అవుతోంది.

## టిడిపిలోకి పలు కుటుంబాల చేరిక




**నందికొట్కూరు, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

పట్టణంలోని మారుతి నగర్ లో ఎస్సీ కాలనీ చెందిన 20 కుటుంబాలు అయ్యన్న ఆధ్వర్యంలో గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గిత్త జయ సూర్య కండువా వేసి పార్టీలోకి స్వాతం పలికారు. ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం వ్యతిరేక విధానాలకు విసుగు చెంది తెలుగుదేశం పార్టీలో చేరారని రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుకి కృషి చేయాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి నాయకుడు మాంద్ర శివానందరెడ్డి పాల్గొన్నారు.

## చికిత్స కోసం రూ.2.5 లక్షల ఎల్.ఓ.సీ అందజేత

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కార్యాకుల వెంకట రాములు



**పెబ్బేరు, మార్చి 21 (పీపుల్స్ మోటివేషన్):-**

పెబ్బేరు మున్సిపల్ పట్టణంలోని 4వ వార్డు వినాయక నగర్ కు చెందిన కొంద్రా చిన్న రంగన్న తండ్రి కొంద్రా నాగప్ప గత కొన్ని రోజులుగా కాలేయ వ్యాధి సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న బాధితున్ని ఏ.ఐ.పీ.సీ కోఆర్డినేటర్, వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయ కర్త డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి,పరామర్శించారు. విషయాన్ని,పెబ్బేరు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి,దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి, బాధితునికి మెరుగైన వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్.వో.సి ద్వారా రూ.2 రెండు లక్షల 50 యాభై వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బాధితుని కుటుంబ సభ్యులు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి,ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిసి డిక్లరేషన్ ప్రకటించిన చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్

**డోన్ : మార్చి21(పీపుల్స్ మోటివేషన్)**



పట్టణ డోన్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్ ఆధ్వర్యంలో జయహో బిసి కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కేశన్న గౌడ్ మాట్లాడుతూ బీసీలకు పార్టీ ఎంతో మేలు చేసింది ఆ మేలుకు కృతజ్ఞతగా ఈరోజు బీసీలు అందరూ ఏకతాటిపై టిడిపికి మనం వెన్నుదన్నుగా నిలబడి ప్రభుత్వ ఏర్పాటులో బీసీలు ఐక్యతగా పార్టీ కోసం పనిచేయాలని కోరడం జరిగింది. అలాగే బీసీ డిక్లరేషన్ పథకాల గురించి చెబుతూ 50 సంవత్సరాలు దాటిన బీసీలకు పెన్షన్ ఏర్పాటు చేయడమైంది అలాగే పెన్షన్ కూడా నాలుగువేలకు పెంచడం జరుగుతుందని తెలియజేశారు. బీసీల కోసం ప్రత్యేకమైన బీసీ రక్షణ చట్టం తీసుకురావడం జరుగుతుంది. ఈ చట్టం వలన బీసీలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చట్టమే రక్షణ కల్పిస్తుందని తెలియజేశారు. ఈ ప్రభుత్వము స్థానిక సంస్థలలో బీసీలకు ఉన్న 34% రిజర్వేషన్లు 24 శాతానికి తగ్గించి మన బీసీల గొంతు కోసిందని తిరిగి మనం రాబోవు ప్రభుత్వం దానిని 34% పెంచి 16,800 బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశాలు వచ్చే విధంగా ఏర్పాటు చేయబోతుందని హర్షం వ్యక్తం చేశారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# దీపావళి రోజున ఇంట్లో ఈ 5 మొక్కలను నాటండి..



హిందూ మతంలో దీపావళి పండుగకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున లక్ష్మీదేవితో పాటు గణేశుడిని పూజించే సంప్రదాయం ఉంది. లక్ష్మీ దేవికి స్వాగతం చెబుతూ దీపావళి పండగను జరుపుకోవడానికి ఇప్పటికే ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అటువంటి పరిస్థితిలో వాస్తు శాస్త్రంలో కొన్ని నియమాలు పేర్కొన్నారు. వీటిని పాటించడం ద్వారా లక్ష్మీ దేవి అనుగ్రహాన్ని పొందవచ్చు. వాస్తు శాస్త్రం ప్రకారం దీపావళికి ముందు లేదా దీపావళి రోజున కొన్ని ప్రత్యేక మొక్కలను ఇంట్లో నాటవచ్చు. వీటిని ఇంట్లో పెట్టుకుంటే మహాలక్ష్మి అనుగ్రహం లభిస్తుంది. దీనితో పాటు సిరి సంపదలు, సానుకూల శక్తి పెరుగుదల ఉంటుంది. దీపావళి రోజున శుభప్రదంగా ఉండాలంటే ఏయే మొక్కలు నాటాలో తెలుసుకుందాం..లక్కీ ప్లాంట్: దీపావళి సందర్భంగా ఇంట్లో లక్కీ ప్లాంట్ ను పెంచుకోవచ్చు. ఇంట్లో ఈ మొక్కను నాటడం వల్ల అదృష్టం వస్తుంది. అంతేకాదు ప్రతి రంగంలో విజయం సొంతం అవుతుంది. చేపట్టిన పనుల్లో ఆటంకాలు ఏర్పడితే తిరిగి ప్రారంభమవుతాయి. ఈ మొక్కను ఆగ్నేయ దిశలో ఉంచడం శుభప్రదంగా పరిగణించబడుతుంది.తులసి మొక్క: కార్తీక మాసంలో తులసి మొక్క అత్యంత పవిత్రమైనదిగా పరిగణించబడుతుంది. దీపావళి రోజున దీనిని నాటితే చాలా రెట్లు ఎక్కువ ఫలాలు వస్తాయి. ఇంట్లో పెట్టుకోవడం వలన పాజిటివ్ ఎనర్జీ వేగంగా పెరుగుతుంది. దీనితో పాటు లక్ష్మీదేవి అనుగ్రహంతో ప్రతి రంగంలో విజయాలు, సంపదలు పెరుగుతాయి.శంఖం పువ్వు: దీపావళి సందర్భంగా ఇంట్లో అపరాజిత లేదా శంఖం పువ్వు మొక్కను నాటవచ్చు. వాస్తు శాస్త్రం ప్రకారం ఈ మొక్కను ఇంట్లో నాటడం ద్వారా లక్ష్మీదేవి చాలా సంతోషంగా ఉంటుంది. సిరి సంపదలు కలుగుతాయి. వాస్తు శాస్త్రం ప్రకారం తూర్పు, ఉత్తరం, ఈశాన్య దిశలో అపరాజిత మొక్కను నాటడం శుభప్రదం. అంతేకాదు ప్రధాన ద్వారానికి కుడి వైపున ఉంచడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది.జాడే మొక్క: వాస్తు శాస్త్రం ప్రకారం దీపావళి రోజున సంపద, శ్రేయస్సు , ఆనందాన్ని ఇచ్చే ఈ మొక్కను నాటడం చాలా శుభప్రదంగా పరిగణించబడుతుంది. ఇంట్లోనే కాకుండా ఆఫీసులో కూడా జాడే మొక్కను పెంచుకోవడం శుభప్రదం. దీనివల్ల వ్యాపారంలో వృద్ధితోపాటు ఆర్థిక లాభం కూడా ఉంటుంది. మీరు దీన్ని మీ ఇంటిలోని తూర్పు దిశలో ఏర్పాటు చేసుకోవాలి.

# వివాహం జాప్యం ఈ గ్రహణ ప్రభావం కావొచ్చు..

వేద జ్యోతిషశాస్త్రంలో నవ గ్రహాల్లో రాహువు ఒకటి. ఈ రాహు గ్రహం వివాహంతో సహా జీవితంలోని వివిధ అంశాలపై ప్రభావం చూపిస్తుంది. ముఖ్యంగా ప్రతి వ్యక్తి జీవితంలో పెళ్లి అనేది ఒక ముఖ్యమైన మలుపు.. ఈ వైవాహిక జీవితం శుభా అశుభాలను రాహువు నిర్ణయిస్తుంది. రాహువు ప్రభావంతో వైవాహిక జీవితానికి అశుభకరమైనదిగా పరిగణించబడుతుంది. జ్యోతిష్య శాస్త్రంలో రాహు ప్రయాణం గురించి అవగాహన కోసం నిపుణులైన జ్యోతిష్కుడి సలహాలను తీసుకోవాలి.రాహువు ప్రభావాన్ని అర్థం చేసుకోవడం: వేద జ్యోతిషశాస్త్రంలో నవగ్రహాలు అని పిలువబడే తొమ్మిది గ్రహాల్లో రాహువు ఒకటి. తరచుగా కోరికలు, భౌతికవాదం, జీవితంలోని అసాధారణ అంశాలతో ముడిపడి ఉంటుంది. వివాహం విషయంలో జాతకంలో రాహువు స్థానం మీ సంబంధాన్ని, వివాహ అవకాశాలను గణనీయంగా ప్రభావితం చేస్తుంది.అశుభ రాశులు: వివాహం ఆలస్యం: రాహువు చేసే అశుభ కార్యాల్లో ప్రధానమైంది వివాహం ఆలస్యం. రాహువు వివాహానికి సంబంధించిన ఏడవ ఇంటిని ప్రభావితం చేస్తే.. ఆ వ్యక్తులు భాగస్వామిని కనుగొనడంలో అడ్డంకులు, జాప్యాన్ని ఎదుర్కొంటారు.సాంప్రదాయేతర వివాహాలు: రాహువు ప్రభావం కులాంతర లేదా అంతరం మత సంబంధాల వంటి సాంప్రదాయేతర, అన్యదేశ వివాహాలకు దారి తీస్తుంది. కొన్ని సంస్కృతులలో రాహువు అశుభకరమైనదిగా పరిగణిస్తారు.వైవాహిక అసమ్మతి: ఎవరి జాతకంలో రాహువు కొన్ని స్థానాల్లో ఉండటం వల్ల వైవాహిక వైరుధ్యాలు, విభేదాలు, అస్థిరత, సంబంధంలో అపనమ్మకం ఏర్పడవచ్చు.అవిశ్వాసం: కొన్ని సందర్భాల్లో రాహువు శక్తి.. వ్యక్తుల వివాహ బంధంలో అవిశ్వాసం లేదా రహస్య ప్రవర్తనకు గురి చేస్తుంది. భార్యాభర్తల సంబంధాన్ని దెబ్బతీస్తుంది. వివాహంలో అశుభ రాహువు కారణాలు: వివాహంపై రాహువు అశుభ ప్రభావానికి అనేక అంశాలు దోహదం చేస్తాయి. కుజుడు లేదా శని వంటి గ్రహాలతో కలయిక, నిర్దిష్ట గృహాలలో రాహు ప్రయాణం, గత చర్యల నుండి కర్మ ప్రభావాలు, రాహువుతో కూడిన కాల సర్ప దోషం లేదా గ్రహణ దోషం వంటి దోషాలు. శుభప్రదం కోసం చేయాల్సిన పరిహారాలు.. ఎవరి వివాహంలోనైనా రాహువు పాత్ర గురించి లోతైన అవగాహన పొందడానికి.. నిపుణులైన జ్యోతిష్కుడిని సంప్రదించడం మంచిది. రాహువు ఏర్పరచే సవాళ్లను పరిష్కరించడానికి సరైన దిశ నిర్దేశం, పరిష్కారాలను అందించగలరు.




# ఇండియా బుక్ రికార్డుల్లో చోటు..?


సాదరణంగా ప్రతి మనిషి జీవితంలో బాల్యం ఎంతో ముఖ్యమైనది. ఎందుకంటే బాల్యంలో స్నేహితులతో ఆడుకోవడం.. అమ్మానాన్నల దగ్గర గారాబంగా ఉండడం చేస్తూ ఉంటారు చిన్న పిల్లలు. ఇక మనం కూడా బాల్యంలో ఇదే చేసి ఉంటాం. అందుకే బాల్యం అనేది ఎన్నో మధురానుభూతుల సమ్మేళనంగా కూడా మిగిలిపోతూ ఉంటుంది. మన బాల్యంలో చేసిన చిన్న చిన్న తుంటరి పనులు.. స్నేహితులతో చేసిన అల్లరి అని ఇక జీవితాంతం గుర్తుండిపోతూ ఉంటాయి అని చెప్పాలి.అందుకే ప్రతి ఒక్క మనిషికి కూడా బాల్యం అనేది ఎంతో ముఖ్యం. అయితే మీరు మీ బాల్యంలో ఏం చేశారు అంటే స్నేహితులతో ఆడుకోవడం అమ్మ నాన్నలకు చిరాకు వచ్చేలా అల్లరి చేయడం.. ఇలా చాలానే చేసాం అని చెప్తూ ఉంటారు. కానీ నేటి రోజుల్లో పిల్లలను రేపు పెద్దయ్యాక ఏం చేశారు అని అడిగితే మాత్రం.. ఆ రికార్డు బద్దలు కొట్టాం.. ఈ రికార్డు బద్దలు కొట్టాం అని చెబుతూ ఉంటారు. ఎందుకంటే నేటి రోజుల్లో పిల్లలు కాదు. చిచ్చర పిడుగుల్లా ఉన్నారు. అప్పుడప్పుడే బుడిబుడి అడుగులు వేస్తున్న వయసులో కూడా ఏకంగా రికార్డులు కొల్లగొడుతూ ఉండడం గమనార్హం. మొన్నటికి మొన్న ఒక ఆరు నెలల చిన్నారి ఇలా ఒక రికార్డు బద్దలు కొట్టగా ఇప్పుడు రెండేళ్ల చిన్నారి



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో నా పేరు నమోదు చేసుకుంది. హైదరాబాద్ మోతీ నగర్ పార్థ సారథి నగర్ కు చెందిన సినీ కాస్ట్యూమ్ డిజైనర్ శ్రీను, లక్ష్మి నాగ సంతోషి దంపతుల కుమార్తె ధన్విత శ్రీ సాయి. చిన్నారి వయసు రెండేళ్లు. ప్రస్తుతం నర్సరీ చదువుతుంది. అయితే దేశంలోని రాష్ట్రాలు వాటి రాజధానుల పేర్లను ఇట్టే చెబుతుంది. అంతేకాదు 40 శ్లోకాలను కూడా గుక్క తిప్పుకోకుండా అనర్గళంగా చెప్పేస్తుంది. దీంతో ఈ రెండేళ్ల చిన్నారి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకుంది.

# జుట్టు రాలడాన్ని తక్షణమే ఆపేసి సూపర్..?

జుట్టు రాలడాన్ని నిరోధించడానికి కొబ్బరి పాల రెమిడీ చాలా అద్భుతంగా పనిచేస్తుంది. కొబ్బరి పాలతో హెయిర్ మసాజ్ ఇంకా షాంపూ తర్వాత కొబ్బరి పాలను జుట్టుకు అప్లై చేయడం వల్ల జుట్టు రాలడం ఈజీగా ఆగిపోతుంది.మనం కొబ్బరి పాలను సాధారణంగా ఆహారంలో ఉపయోగిస్తాం. ఈ కొబ్బరి పాలు సహజమైన మాయిశ్చరైజర్. బలహీనమైన జుట్టుకు అవసరమైన పోషణను అందించడానికి కొబ్బరి పాలను ఉపయోగిస్తే చాలా మంచిది.పొడిబారడం, చివర్లు చీలిపోవడం, చుండ్రు సమస్య నుంచి బయటపడేందుకు కూడా కొబ్బరి పాలు చాలా బాగా ఉపయోగపడతాయి. ఇక మన జుట్టుకు కొబ్బరి పాలను ఎలా ఉపయోగించాలో ఇప్పుడు తెలుసుకుందాం.మీ జుట్టు కనుక వేగంగా రాలిపోతుంటే, కొబ్బరి పాలలో కొంచెం కర్పూరాన్ని కలిపి దాన్ని పేస్ట్ లా చేయండి. ఈ కొబ్బరి పాలు, కర్పూరం పేస్ట్ ను హెయిర్ ఆయిల్ లాగా తలకు బాగా పట్టించండి. దాన్ని జుట్టు మూలాలకు అప్లై చేసిన తర్వాత, కాసేపు మసాజ్ చేయండి. 1 నుండి 2 గంటల తర్వాత తేలికపాటి ఇంకా నాణ్యమైన షాంపూతో తలస్నానం చేయండి. మీ జుట్టు బాగా పొడిగా ఉంటే, షాంపూతో తలస్నానం చేసిన తర్వాత కండీషనర్‌కు బదులుగా కొబ్బరి పాలను జుట్టుకు అప్లై చేయండి. ఆ జుట్టు పొడిగా మారినప్పుడు జుట్టు రాలే సమస్య వస్తుంది. మీరు షాంపూతో తలస్నానం చేసిన తర్వాత కొబ్బరి పాలను అప్లై చేయడం వల్ల జుట్టు పొడిబారకుండా %శ్రీ% మెరుపు పుంజుకుంటుంది.ఈ కొబ్బరి పాలను మీ జుట్టుకు కనీసం వారానికి రెండు సార్లు రాయండి. కొబ్బరి పాలను జుట్టుకు పట్టించి తేలికగా కాసేపు మసాజ్ చేయండి. కొబ్బరి పాలను మీ జుట్టుకు పట్టించి 1 గంట సేపు అలాగే ఉంచండి. ఆ తరువాత షాంపూ చేయటం మంచిది.ఇక నెరిసిన జుట్టు సమస్యకు కూడా కొబ్బరి పాలు అప్లై చేయటం వల్ల చాలా మేలు జరుగుతుంది. కొబ్బరి పాలను కొబ్బరి నూనెతో కలిపి జుట్టుకు బాగా పట్టించాలి. ఉదయం పూట తలస్నానం చేసే ముందు కొబ్బరి నూనె, కొబ్బరి పాలు మిక్స్ చేసి మీ జుట్టుకు అప్లై చేసి కాసేపు అలాగే ఉంచి ఆ తర్వాత కడిగేయాలి. ఇలా చేయడం వల్ల జుట్టు నెరవడం ఈజీగా ఆగిపోతుంది.




# మంగు మచ్చలను పోగొట్టడానికి జాజికాయ..!

సాధారణంగా మొటిమలతో వచ్చిన మచ్చలు అయితే వారం పది రోజుల్లోగా క్రమంగా తగ్గుముఖం పడతాయి. కానీ మంగు మచ్చలుగా మాత్రం ఎటువంటి క్రీములు వాడినా,ఎంతటి చికిత్స చేసుకున్న అవి అసలు వదలవు.అంతేకాక అవి ఒకచోట మొదలయ్యి మొత్తం ముఖమంతా వ్యాపించి,మొఖాన్ని అందవిహీనంగా తయారు చేస్తాయి.అటువంటి వారి కోసం జాజికాయతో చేసే చిట్కా చాలా బాగా ఉపయోగపడుతుందని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు.అటువంటి జాజికాయతో ఎలా ఉపయోగించాలో,మంగు మచ్చలను ఎలా తరిమి కొట్టాలో మనము తెలుసుకుందాం పదండి.. సాధారణంగా మంగు మచ్చలు ముఖంపై సూర్యరశ్మి పడడంతో,అలర్జీ వచ్చి మంగు మచ్చలు వస్తాయి మరియు హార్మోనల్ ఇన్ బాలన్స్ వల్ల కూడా ఇవి రావడానికి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.కావున ముందు నుంచే సున్నితమైన చర్మం కలవారు సూర్యరశ్మిలోకి అంటే ఎండలోకి వెళ్లేటప్పుడు సన్ స్క్రీన్ రాసుకోవడం,స్కార్ఫ్ కట్టుకోవడం లేదా గొడుగు క్యారీ చేయడం వంటివి చేయడం ఉత్తమం.మరియు హార్మోనల్ ఇన్ బ్యాలెన్స్ తో మంగు మచ్చలు వచ్చేటట్టు అయితే హార్మోనల్ ని సెట్ చేసుకోవడం కూడా మన బాధ్యతే. ఈ చిట్కా కోసం ముందుగా మంగు మచ్చలను పోగొట్టుకోవాలంటే ముఖంపై ఎటువంటి బ్యాక్టీరియా లేకుండా రోజుకు రెండు నుంచి మూడుసార్లు మొహం బాగా కడుక్కోవాలి.ఆ తరువాత ఒక జాజికాయ తీసుకొని,అరుగురాయిపై తేనె వేసి జాజికాయను అరగదీయాలి.ఇలా అరగదీస్తున్నప్పుడే దానికి తోడుగా ఒక్కొక్క చుక్క రోజ్ వాటర్ వేస్తూ అరగదీసి,మంగు మచ్చలపై రాయాలి. ఇలా దానిని అరగంటసేపు ఆరనిచ్చిన తర్వాత గోరు వెచ్చని నీటితో మెల్లగా రుద్దుతూ శుభ్రం చేసుకుంటే సరిపోతుంది.మరియు ఆయిల్ ఫ్రీగా ఉన్న మాయిశ్చరైజర్ కానీ,సన్ స్క్రీన్ కానీ రాయడం చాలా ఉత్తమం.ఇలా మీరు కూడా ఇటువంటి సమస్యతో బాధపడుతూ ఉంటే వెంటనే జాజికాయను తెచ్చి ఇలా చేసి చూడండి.మరియు వీటితో పాటు చర్మం డిహైడెడ్ గురికాకుండా తగినంత నీరు తీసుకోవడం,నీటి శాతం అధికంగా ఉన్న ఫ్రూట్స్ మరియు కూరగాయలు తినడం కూడా చాలా ముఖ్యం.



# పెదవులపై నలుపుదన్నాన్ని కొనితెచ్చే అలవాట్లు ఇవే..!

సాధారణంగా కొంతమందికి పెదవులు పుట్టుకతోనే నలుపుగా ఉంటాయి.కానీ కొంతమందికి మాత్రం ఉన్నప్పుడు భలే లేతగా,గులాబీ రంగులో ఉంటాయి. కానీ క్రమంగా వారు పెదవులను వారి అలవాట్లతోనే నలుపుకి మార్చుకుంటూ ఉంటారు.తరువాత ఆ నలుగుతనం పోగొట్టుకోలేక ఎన్నో రకాల బ్యూటీ ప్రొడక్ట్స్ వాడిన ఫలితం లేక తెగ ఇబ్బంది పడుతూ ఉంటారు.అసలు లేత గులాబీ రంగులో ఉన్న పెదాలను నలుపు రంగులోకి మార్చే అలవాట్లు ఏంటో మనము తెలుసుకుందామా..అధిక మెలనిన్ ఉత్పత్తి..సాధారణంగా మన శరీర రంగు మెల్లనిన్ ఉత్పత్తిపైనే ఆధారపడి ఉంటుంది.అలాంటి మెలనిన్ ఉత్పత్తిని పెంచే ఆహారపు అలవాట్లు కూడా పెదవులు నల్లగా అవ్వడానికి కారణమని చర్మ నిపుణులు చెబుతున్నారు.కావున విటమిన్ సి అధికంగా కల ఆహారాలు తినడంతో పెదవులను ఎర్రగా మార్చుకోవచ్చు. అధిక టీ,కాఫీలను త్రాగటం.. రోజూ అధికంగా టీలు,కాఫీలు తాగే వారి పెదవులు కూడా చాలా నల్లగా మారుతాయి.ఇందులో ఉన్న అధిక కెఫెన్ పెదవులను నల్లగా మార్చేందుకు దోహదపడతాయి. కావున వీలైనంతవరకు కాఫీ,టీలకు దూరంగా ఉండటం అలవాటు చేసుకోవాలి. ధూమపానం.. ధూమపానం, మధ్యపానం వంటి చెడు అలవాట్లు గల వారికి కూడా పెదవులు నల్లగా మారుతూ ఉంటాయి.అందులోబీడీ, సిగరెట్లు ఉన్న పొగాకు వల్ల నల్లగా వీలైనంత త్వరగా వీటి నుంచి బయటపడడం చాలా ఉత్తమం. అందంగా ఉండాలని అదే పనిగా రకరకాల కెమికల్ ప్రొడక్ట్స్ వాడుతూ పదే పదే వాటిని తాకుతూ ఉండటం వల్ల,వారి పెదవులు మరింత అందంగా మారకపోగా, పెదవులు నల్లగా మారే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కావున అధిక కేరింగ్ కూడా చాలా సమస్యలను తెచ్చిపెడుతుంది.లోపల ఉన్న వ్యాధులు.. మన శరీరంలో ఉన్న కొన్ని రకాల వ్యాధులను పెదవులు రిఫ్లెక్ట్ చేస్తాయని చర్మ నిపుణులు చెబుతున్నారు. శరీరంలో అడ్రినల్ గ్రంధి సమస్యలు,మెలస్మ సమస్యలు,విటమిన్ లోపాల వల్ల కూడా పెదవులు నల్లగా కనిపిస్తూ ఉంటాయి.వీటిని సరి చేసుకోవడం వల్ల పెదవులు తిరిగి వాటి రూపాన్ని మరియు రంగును పొందుతాయి.కావున సమస్యలు ఏమైనా ఉన్నాయేమో అని చెక్ చేయించుకోవడం చాలా ఉత్తమం.మీరు కూడా ఈ సమస్యతో బాధపడుతూ ఉంటే పైన చెప్పిన జాగ్రత్తలు తప్పక పాటించండి.



తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శుక్రవారం | మార్చి | 22 | 2024



# కార్తీక మాసంలో శ్రీశైలం సామూహిక గర్భాలయ అభిషేకాల నిలుపుదల..



ఇల కైలాసం శ్రీశైలంలో ఈనెల 14 నుండి డిసెంబరు 12 వరకు కార్తీక మాసోత్సవాలు జరగనున్నాయి అయితే కార్తీకమాస పర్వదినాలు, సెలవు రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రాన్ని సందర్శించే అవకాశం ఉంటుందని ముందస్తు ఆలోచనతో దేవస్థానం ఈవో డి.పెద్దిరాజు కీలక నిర్ణయం తీసుకున్నారు.శ్రీశైలం మల్లన్న దర్శనార్థం క్షేత్రానికి వచ్చే భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనాలు కల్పించేందుకు వీలుగా కార్తీక మాస మంతా గర్భాలయ ఆర్జిత అభిషేకాలు, సామూహిక ఆర్జిత అభిషేకాలు, వృద్ధ మల్లికార్జునస్వామి ఆర్జిత అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. అదే విధంగా కార్తీకమాసంలో రద్దీ రోజుల్లో శ్రీ స్వామి వారి స్పర్శదర్శనం కూడా పూర్తిగా నిలుపుదల చేశామని కార్తీక మాస మంతా సామూహిక, గర్భాలయా అభిషేకాలు పూర్తిగా నిలుపుదల చేసామని చెప్పారు. అలానే కార్తీక శని, ఆది, సోమ, కార్తీక పౌర్ణమి, ఏకాదశి రోజులలో స్పర్శ దర్శనాలు కూడా రద్దు చేసామన్నారు. శని, ఆది, సోమవారం అలానే రద్దీ రోజులలో భక్తులందరికి శ్రీ స్వామి వారి అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తామన్నారు. అలానే కార్తీకమాసం సాధారణ రోజులలో స్పర్శ దర్శనానికి 4 విడతలుగా పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించేందుకు నిర్ణయించామని టికెట్స్ ఆన్లైన్ లో అందుబాటులో ఉంచామని దేవస్థానం ఈవో పెద్దిరాజు నిర్ణయించారు. శ్రీశైలం వచ్చే భక్తులకు కార్తీకమాసంలో ఎలాంటి ఆ సౌకర్యాలు లేకుండా అన్ని అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కార్తీక దీపారాధన భక్తులకు ఆలయ ఉత్తర మాడ వీధిలో భక్తులు దీపాలు వెలిగించుకోవాలని తెలిపారు.


# అయోధ్య రామాలయ ప్రతిష్ట వేళ మరో అపూర్వ ఘట్టం..

రాఘవుడు కొలువు దీరనున్న అయోధ్య రామాలయ ప్రతిష్ట సందర్భంగా మరో అపూర్వ ఘట్టం జరగబోతోంది. రాముని అక్షింతలు.. ప్రత్యేక పూజా కార్యక్రమాల తర్వాత దేశంలోని ప్రతి లోగిలికీ చేరబోతున్నాయి. విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా రాముడికి సమర్పించిన అక్షింతల్ని దేశవ్యాప్తంగా 5 లక్షల గ్రామాలకు పంపిణీ చెయ్యబోతోంది ట్రస్ట్. వీహెచ్‌పీ నేతృత్వంలో జరగబోతోంది ఈ కార్యక్రమం. హైందవ సమాజం కంటున్న సనాతన కల త్వరలోనే సాకారం కానుంది. అయోధ్యలో రామాలయం నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఆదిపురుష్ రామ్‌లల్లా విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి వేళయింది.. భవ్య ముహూర్తం 22 జనవరి 2024గా నిర్ణయించారు. 24 మెట్లు ఎక్కితే రామ మందిర ప్రాంగణం, అద్భుతమైన సింహద్వారం, మూడు అంతస్తుల్లో రాఘవుడు కొలువుండే గర్భగుడి.. ఎదురుగా వీర భక్త హనుమాన్ సన్నిధి . సూర్యోదయం వేళ భానుడి తొలి కిరణాలు రామచంద్రుడికి పాదాలు తాకేలా ఏర్పాటు ఇలా అయోధ్యపురి కోసం సర్వం సిద్ధమైంది. ఇక జగదాభిరాముడి కొలువుదీరడమే తరువాయి. జనవరి 22న రామయ్య విగ్రహ ప్రతిష్ట మహోత్సవం. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఈ వేడుకలో పాల్గొంటారు. దేశవ్యాప్తంగా పాతిక వేల మంది హిందూ సంఘాల నేతలకు, మరో పాతిక వేల మంది సన్యాసులకు, ఇంకో పదివేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానాలు వెళు_న్నాయి.



# మీ ఇంట్లో తులసి మొక్క ఉందా.. ఈ విషయాలు తెలుసుకోకపోతే అరిష్టమే.!

హింధూ సాంప్రాదాయం ప్రకారం ప్రతీ భారత స్త్రీలు ఇంట్లో తులసి మొక్కకు పూజలు చేస్తుంటారు. తులసి మొక్కను దేవతా స్వరూపంగా భావించి క్రమం తప్పకుండా దీపం వెలిగిస్తారు. అయితే.. తులసి మొక్క శ్రీ విష్ణువు, లక్ష్మీదేవి స్వరూపం అని పెద్దలు చెబుతారు. ఈ మొక్కకు పూజలు చేయడం వల్ల లక్ష్మీదేవి, విష్ణువు అనుగ్రహం పొందుతారని పూర్వీకుల నమ్మకం. తులసి మొక్కకు పూజలు చేసేటప్పుడు పుణ్యమే కాకుండా.. ఈ మొక్క విషయంలో తెలియక చేసిన కొన్ని తప్పుల కారణంగా అరిష్టం కూడా వస్తుందట. అందుకే తులసి మొక్క గురించి పూర్తిగా తెలుసుకోవాలి. కొన్ని కొన్ని సార్లు తులసి మొక్క ఎండిపోతుంది. కొంతమంది ఏం చేస్తారంటే.. ఎండిన మొక్కను తీసేసి వెంటనే కొత్త మొక్కను నాటుతారు. అయితే.. అలా చేయకూడదట. ఎండిన మొక్కను తీయడానికి కూడా ఓ మంచి సమయం చూసుకొని తీయాలని పూర్వీకులు చెబుతున్నారు. అయితే.. తులసి మొక్కను గురువారం నాటడం మంచిదని చెబుతున్నారు పండితులు. గురువారం శ్రీహరికి ప్రీతి పాత్రమైన రోజుట. అందుకే గురువారం ఇంట్లో తులసి మొక్కని నాటితే విష్ణువు అనుగ్రహం లభిస్తుందట. ఇక మీ ఇంట్లో ఈశాన్యం, ఉత్తరం, తూర్పు దిశలలో తులసిని నాటవచ్చు. ఇక తులసి మొక్కని సోమ, బుధ, ఆది వారాల్లో అలాగే ఏకాదశి, సూర్య, చంద్ర గ్రహణాల రోజున అసలు నాటకూడదట. అంతే కాకుండా ఆ రోజుల్లో కనీసం తులసి మొక్కని ముట్టుకోకూడదని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆదివారం, బుధవారం తులసి మొక్కకి నీరు పోయకూడదు. అలాగే సూర్యాస్తమయం తర్వాత తులసి ఆకులను కోయకూడదు. అదే విధంగా ఎండిపోయిన తులసి మొక్కని ఇంట్లో ఉంచకూడదు. అది మీ జీవితంలో లేని సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి ఎండిపోయిన తులసి మొక్కని తీసేసి ప్రవహించే నీటిలో వేయాలని చెబుతున్నారు పూర్వీకులు. వీటితో పాటుగా.. తులసి మొక్క ఇంట్లో ఉండటం కారణంగా.. పూజలకు మాత్రమే కాకుండా సైంటిఫిక్‌గా కూడా ఇది ఎంతో మంచిదని రుజువైంది. దీని నుంచి వచ్చే గాలి, తులసి ఆకుల రసం మెడిషన్‌గా కూడా ఉపయోగపడుతోంది. కాబట్టి పూజల కోసం కాకపోయినా ఇంట్లో తులసి మొక్కను పెంచడం మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు.




# సాక్స్ లేకుండా బూట్లు వేసుకోకూడదా..?

ఈ రోజుల్లో చిన్న పిల్లల దగ్గరి నుండి పెద్దవారి వరకు అందరూ బూట్లు ధరిస్తున్నారు. అందరూ మామూలుగా సాక్స్ వేసుకొని తరువాత షూస్ వేసుకుంటారు.అయితే ఈ మధ్యకాలంలో ఫ్యాషన్ అని ఎవరో ఒకరు ఏదో ఒకటి మొదలు పెడితే అది మంచిదా కాదా అని కాకుండా అందరూ దానినే ఫాలో అవుతున్నారు. ఇప్పుడు ఫ్యాషన్ గా ఎక్కువమంది సాక్స్ లేకుండా బూట్లు వేసుకుంటున్నారు కానీ ఇది మంచి పద్దతి కాదు. దీని వలన మనకు కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి.మన పాదాలు సుమారు రోజుకు 300 %ఎశ్రీ% చెమటను విడుదల చేస్తాయి. అయితే మనం సాక్స్ లేకుండా షూస్ వేసుకోవడం వలన పాదం దగ్గర ఉన్న చెమట షూ లోనే ఉండిపోతుంది. దీని వలన మన పాదాలు తేమ పెరుగుతుంది. దీని వలన బ్యాక్టీరియా, ఫంగల్ ఇన్ఫెక్షన్లు ఏర్పడతాయి. అదే సున్నితమైన చర్మం ఉన్నవారికైతే అలర్జీలు వచ్చే అవకాశం ఉంది. సాక్స్ లేకుండా బూట్లు ధరిస్తే రక్తప్రసరణను సంబంధించిన సమస్యలు కూడా వస్తాయి. అలాగే కాళ్ళ మీద దద్దుర్లు, దురదలు వచ్చే అవకాశం ఉంది.నడిచేటప్పుడు ఏదైనా దెబ్బ తగిలినా సాక్స్ లేకపోతే డైరెక్ట్ గా షూస్ నుంచి కాలికి ఎక్కువగా తగులుతుంది. నడిచేటప్పుడు సాక్స్ లలో ఇసుక, దుమ్ము, చిన్న చిన్న రాళ్లు పడటం సహజం. సాక్స్ లేకపోతే వీటి వలన కాళ్లకు ఇబ్బంది కలుగుతుంది . బూట్లు వేసుకునేటప్పుడు తప్పనిసరిగా సాక్స్ వేసుకోవాలి లేకపోతే పైన చెప్పిన సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. పిల్లలకు బూట్లు వేసేటప్పుడు కూడా తప్పనిసరిగా సాక్స్ వేయాలి. పిల్లలు టైట్ గా ఉన్నాయి అని వద్దు అని అన్నా, వాటిని లూజ్ చేసి వాళ్ళ ఆరోగ్య దృష్ట్యా తప్పనిసరిగా సాక్స్ వేయాలి.




# మీతో తాత్కాలిక బంధం మాత్రమే ఉన్నారని చెప్పే సంకేతాలివే..!



రిలేషన్ షిప్ లో అవతల వ్యక్తి తమతో చేస్తున్న పనుల పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్ల వారు మనతో చేస్తున్న రిలేషన్ ఎంత సీరియస్ అన్నది తెలుస్తుంది. ముఖ్యంగా మీతో తాత్కాలిక బంధంతో వారు రిలేషన్ షిప్ లో ఉన్నారని చెప్పే 7 సంకేతాలు ఇవే. మొదటిది ఫ్యూచర్ గురించి సంభాషణ చేయరు. ఆరోగ్యకరమైన వాతావరణం ఉండదు. భాగస్వామితో పంచుకునే ఫ్యూచర్ గురించి సంభాషించడం అనేది ప్రాధాన్యత కలిగి ఉంటుంది. కానీ అలాంటి సంభాషణలు లేకపోతే ఆ బంధం ఎప్పటికీ నిలబడదు. ఇంకా కమిట్మెంట్ లో లోపం స్పష్టంగా కనిపిస్తుంది. వారు మీకు చెప్పిన మాటలు. చేస్తున్న పనులు ఇవన్నీ కూడా అంత కమిటెడ్ గా అనిపించవు. మిమ్మల్ని నెమ్మదిగా వారి జీవితంలోకి చేర్చుకునే ప్రయత్నం చేయకపోతే. వారు మిమ్మల్ని వారి కుటుంబ సభ్యులకు మరియు స్నేహితులకు పరిచయం చేయడానికి సమయాన్ని వెచ్చించకపోతే ఏదో జరుగుతుందని గుర్తించాలి. ఆ ప్రయత్నం చేయకపోతే మాత్రం మీతో అతను సీరియస్ రిలేషన్ షిప్ లో లేరని అర్ధం చేసుకోవాలి. మీతో జీవితం పంచుకునే భాగస్వామి తమకు ఇష్టమైన సినిమాలు మిగతా విషయాల గురించి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తారు. కానీ వారు మీ ఫోటోలను మీ విషయాలను పోస్ట్ చేయడానికి సాహసించరు.మీతో వారు ప్రవర్తిస్తున్న తీరు మీతో వారు అంత సీరియస్ రిలేషన్ షిప్ ఉండట్లేదని అర్ధమవుతుంది. అంతేకాదు వారు ఏం చేసినా సరే మీరు అంత సౌకర్యవంతంగా ఉండలేరు. ఏదో విషయంలో మిమ్మల్ని వారు ఇబ్బంది పెడుతుంటారు. మీ మధ్య సరైన సంభాషణలు ఉండవు. ఏదైన బంధం బలపడటానికి రిలేషన్ షిప్ స్ట్రాంగ్ అవడానికి సంభాషణలు చాలా అవసరం. అలాంటిది సభాషణలు లేకపోవడం అనేది దూరం అయ్యేందుకు మొదటి స్టెప్ అని చెప్పొచ్చు. కేవలం వాళ్లకు కన్వినెంట్ గా ఉండే పనులు ఆ టైం లోనే మీతో వారు క్లోజ్ గా ఉంటారు.

# నరక చతుర్ధశిని ఎప్పుడు జరుపుకుంటారు..




దీపావళి ముందు రోజు నరక చతుర్దశి పండుగను జరుపుకుంటారు. కొంతమంది ముఖ్యంగా ఉత్తరాదివారు ఛోటీ దీపావళి కూడా ఈ రోజునే జరుపుకుంటారు. ఇది ప్రతి సంవత్సరం ఆశ్వయుజ బహుళ చతుర్దశి రోజు వస్తుంది.నరక చతుర్దశిని కాళీ చౌదాస్ , నరక్ చౌదాస్ , రూప్ చౌదాస్ , చోటి దీపావళి అని కూడా పిలుస్తారు. పంచాంగం ప్రకారం ఈ సంవత్సరం నరక చతుర్దశి నవంబర్ది 11వ తేదీ శనివారం జరుపుకోనున్నారు. హిందూ మతంలో నరక చతుర్దశికి చాలా ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. నరక చతుర్దశి రోజున లక్ష్మీదేవి ఇంటికి వస్తుందని.. దీంతో ఇంట్లో దారిద్ర్యం తొలగిపోతుందని నమ్ముతారు. నెగెటివ్ ఎనర్జీ ప్రభావం తగ్గి ఇళ్లల్లో సానుకూలత వ్యాపిస్తుంది. నిజానికి నరక చతుర్దశిని జరుపుకోవడం వెనుక ఒక పురాణ కథ ఉంది. నరక చతుర్దశిని జరుపుకోవడం వెనుక అనేక పురాణ కథలు ఉన్నాయి. హిందూ విశ్వాసం ప్రకారం, ఈ రోజున విష్ణువు అవతారమైన శ్రీకృష్ణుడు తన భార్య సత్యభామతో కలిసి నరకాసురుడు అనే రాక్షసుడిని సంహరించాడు. అనంతరం శ్రీకృష్ణుడు నరకాసురుని చెరసాలలో బంధించబడిన 16 వేల మంది స్త్రీలను, మునులను విడిపించాడు. తాము రాక్షసుడి పాలనలోని కష్టాలనుంచి విముక్తి పొందిన ఆనందంలో ప్రజలు నరక చతుర్ధి జరుపుకునే సంప్రదాయం మొదలైంది. ప్రతి సంవత్సరం దీపావళి ముందు రోజుని నరక చతుర్దశిగా జరుపుకుంటారు. ఛోటీ దీపావళి లేదా నరక చతుర్దశి రోజున ఇళ్లలో దీపాలు వెలిగించే సంప్రదాయం ఉంది. మత విశ్వాసాల ప్రకారం ఈ రోజున యమ ధర్మ రాజు పేరుతో దీపం వెలిగిస్తారు. ఈ రోజున యముడిని పూజించడం వల్ల అకాల మృత్యుభయం తొలగిపోయి సర్వ పాపాల నుంచి విముక్తి లభిస్తుందని చెబుతారు. జీవితంలోని కష్టాల నుండి విముక్తి పొందడానికి యముడి పేరుతో సాయంత్రం యమ దీపం వెలిగిస్తారు. అంతేకాకుండా ఇంటి తలుపులకు ఇరువైపులా దీపాలు వెలిగిస్తారు. ఈ రోజున యమ ధర్మ రాజు అనుగ్రహం కోసం ఇంట్లో దీపం వెలిగించి పూజించడం శుభప్రదంగా భావిస్తారు.

# ఈ రాశుల వారు అదృష్టవంతులా?

ప్రతి కుటుంబంలో అన్నదమ్ముల, అక్కచెల్లెల బంధం, అనుబంధం గురించి ఎంత చెప్పినా తక్కువే. ప్రతి ఒక్కరి జీవితంలో తోబుట్టువులు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. కొంత మంది జీవితంలో తోబుట్టువులతో బంధం బలంగా ఉంటుంది. మరికొందరు జీవితంలో తోబుట్టువుల మధ్య బంధం నీటిమీద తామరబొట్టులా ఉంటుంది. అయితే ఈ రాశులకు చెందిన వ్యక్తులు తమ తోబుట్టువులను చాలా ప్రేమిస్తారు. జీవితంలో ఒక స్పెషల్ పేజీ ఇచ్చి ప్రత్యేకంగా చూసుకుంటారు. ఆ రాశులు ఏమిటో తెలుసుకుందాం..

మకర రాశి: ఈ రాశి వారు కుటుంబానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. అంతే కాదు వీరు తమ తోడబుట్టిన వారిని ఎంతో ప్రేమగా చూస్తారు. అంతేకాదు వీరు తమ తోబుట్టువులు సురక్షితంగా, సంతోషంగా , క్షేమంగా ఉండేలా చూసుకుంటారు. అలా ఉన్నారని ఉన్నారని నిర్ధారించుకోవడానికి చాలా కష్టపడతారు. వృషభ రాశి: ఈ రాశి వారి విశ్వసనీయతకు ప్రసిద్ధి చెందింది. వీరు తమ తోబుట్టువుల సంబంధాలను సీరియస్‌గా తీసుకుంటారు. మద్దతు, ఆచరణాత్మక సలహాలను తమ తోబుట్టువులను అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.మిథున రాశి: ఈ రాశి వారు అద్భుతమైన కమ్యూనికేషన్ స్కిల్స్‌కు ప్రసిద్ధి చెందారు. వీరు తమ తోబుట్టువులతో బలమైన బంధాన్ని కలిగి ఉంటారు. తమ సోదర సోదరీమణులతో మాట్లాడడానికి, వారితో ఆలోచనలు, అనుభవాలను పంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు.

తుల రాశి : ఈ రాశివారి సంబంధాల్లో సామరస్యాన్ని, సమతుల్యతను విలువైనదిగా భావిస్తారు. ఇది తమ తోబుట్టువుల బంధాలకు విస్తరించి వారిని కూడా చాలా విలువైన వారీగా భావిస్తారు. తమ మధ్య ఏర్పడిన విభేదాలను పరిష్కరించడానికి, కుటుంబంలో శాంతియుత, సహజ వాతావరణాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తారు. కన్య రాశి: ఈ రాశి వారు చాలా శ్రద్ధాపరులు. వివరాలకు ప్రాధాన్యతనిస్తారు. తమ తోబుట్టువుల అవసరాలు, శ్రేయస్సుపై చాలా శ్రద్ధ చూపుతారు. కుటుంబంలో బాధ్యతాయుతంగా .. వ్యవస్థీకృతంగా కనిపిస్తారు.సింహ రాశి : ఈ వారు తమ తోబుట్టువుల పట్ల విధేయతను, రక్షణను కలిగి ఉంటారు. తన కుటుంబం గురించి గర్వపడుతూ ఉంటారు. అవసరం అయితే తన సోదరులు, సోదరీమణులను రక్షించడానికి తమ మద్దతు ఇవ్వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాడు. ఈ రాశి వారి తోబుట్టువుల పట్ల శ్రద్ధ వహించే సహజ ధోరణిని కలిగి ఉన్నప్పటికీ.. వ్యక్తి గత వ్యక్తిత్వం మారుతుందని గుర్తుంచుకోవాలి. తోబుట్టువుల సంబంధాలు ప్రత్యేకమైనవి .. అయితే కొన్ని సార్లు అనేక అంశాలచే ప్రభావితమవుతాయి.



పీపుల్స్ మోటివేషన్
People's Motivation
తెలుగు దినపత్రిక

# సైతాన్ విజయంపై జ్యోతిక ఆనందం




దక్షిణాది కథానాయిక జ్యోతిక 25 ఏళ్ల తర్వాత బాలీవుడ్‌లో చేసిన సినిమా 'సైతాన్'. ఇందులో ఆమెతో పాటు అజయ్‌దేవగణ్ , ఆర్.మాధవన్ కీలక పాత్రల్లో నటించారు. వికాశ్ భల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మార్చి 8న విడుదలై మంచి వసూళ్లు రాబడుతోంది. బాక్సాఫీస్ వద్ద 150 కోట్ల మైలురాయిని అధిగమించిందని ట్రేడ్ వర్గాల సమాచారం. ఈ సినిమా విజయం సందర్భంగా నటి జ్యోతిక ఇన్‌స్టాగ్రామ్‌లో చిత్రబృందంతో ఉన్న వీడియో షేర్ చేస్తూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'శితాన్ అంచనాలు నిజం చేస్తూ విజయం సాధించింది. చిత్రబృందానికి అభినందనలు. కొన్ని సినిమాలు గమ్యస్థానాలు మాత్రమే. కానీ ÷తాన్ జ్ఞాపకాలు, సృజనాత్మకత, ప్రతిభ ముఖ్యంగా చిరకాల స్నేహితులతో చేసిన ప్రయాణం. ఇంత గొప్ప చిత్రంలో భాగం అయినందుకు సంతోషంగా ఉంది. నిర్మాణ సంస్థలు అజయ్‌దేవగణ్ ఫిల్మ్స్, పనోరమా స్టూడియోస్, జియో స్టూడియేస్‌కు కృతజ్ఞతలు అని జ్యోతిక పేర్కొన్నారు. కబీర్(అజయ్ దేవగణ్) తన కుటుంబంతో కలిసి సరదాగా గడిపేందుకు ఫామ్‌హౌస్‌కు వెళ్తాడు. దారి మధ్యలో దాబా వద్ద వనరాజ్ (ఆర్. మాధవన్) పరిచయమవుతాడు. అయితే అదేరోజు రాత్రి కబీర్ ఫామ్‌హౌస్‌కు వచ్చి ఫోన్ ఛార్జింగ్ అయిపోయిందని ఛార్జర్ కావాలని అడుగుతాడు. అలా ఆ ఇంట్లోకి ప్రవేశించిన వనరాజ్, కబీర్ కుమార్తె జాన్వీ(జాంకీ)ని హిప్నటైజ్ చేస్తాడు. అప్పటి నుంచి వనరాజ్ ఏం చెబితే జాన్వీ అదే చేస్తుంది. ఈ వనరాజ్ ఎవరు కబీర్ కుటుంబాన్ని ఎందుకు లక్ష్యంగా చేసుకున్నాడు? అతని బారిన పడిన జాన్వీని కాపాడటానికి కబీర్ కుటుంబం ఏం చేసింది?..తదితర అంశాలతో ఈ సినిమాను తెరకెక్కించారు.

## జపాన్‌లో స్వల్ప భూకంపం

### 28వ ఫ్లోర్‌లో బిక్కుబిక్కుమంటూ రాజమౌళి

'ఆర్ఆర్ఆర్'స్పెషల్ స్క్రీనింగ్‌లో భాగంగా చిత్ర దర్శకుడు రాజమౌళి ఆయన తనయుడు కార్తికేయ, నిర్మాత శోభూ యార్లగడ్డ ఇటీవల జపాన్‌కు వెళ్లిన సందర్భంలో... వారు బసచేసిన ప్రాంతంలో భూకంపం సంభవించింది. భూప్రకంపనల వల్ల తాను భయాందోళనలకు గురయ్యానని కార్తికేయ ట్వీట్ చేశారు. భూకంపం అలర్ట్‌కు సంబంధించిన ఫొటో షేర్ చేసిన ఆయన.. జపాన్‌లో ఇప్పుడే భూకంపం వచ్చింది. నేను 28వ ఫ్లోర్‌లో ఉన్నా. భూమి కంపించడం చూసి కొద్ది క్షణాల్లో భూకంపమని అర్థమైంది. నేను చాలా భయపడ్డా. కానీ, నా చుట్టూ ఉన్న జపాన్‌వాసులు ఎలాంటి కంగారు లేకుండా.. ఏదో వర్షం పడుతున్నట్లు ఏమాత్రం చలించలేదని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. స్క్రీనింగ్ అయిపోయింది కదా. ఇండియా వచ్చేయండి, అక్కడ అంతా బాగానే ఉందా అని కామెంట్స్ చేస్తున్నారు. 5.3 తీవ్రతతో గురువారం ఉదయం జపాన్‌లో భూకంపం వచ్చింది. రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఆర్ఆర్ఆర్'. దీనిని దర్శకుడు రాజమౌళి తెరకెక్కించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రికార్డులు సృష్టించింది. మార్చి 18న జపాన్‌లో ఈ సినిమా స్పెషల్ స్క్రీనింగ్ వేశారు. ఈ స్క్రీనింగ్‌లో రాజమౌళి పాల్గొన్నారు. అక్కడి వారు తనపై చూపించిన ప్రేమాభిమానాలను ఉద్దేశించి ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. జపాన్‌వాసులు 'ఆర్ఆర్ఆర్' చిత్రాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారు. అక్కడి ప్రజలు తమకు ఇష్టమైనవారికి 'ఆర్గామి క్రేన్స్'ను బహూకరించడం సంప్రదాయం. ఈ చిత్రాన్ని వీక్షించిన 83 ఏళ్ల వృద్ధురాలు నాకు దానిని ఆప్యాయంగా ఇచ్చారు. అందుకోసం థియేటర్ బయట ఆమె కొన్ని గంటలు ఎదురుచూశారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.



# శ్రీవారి దర్శనం అంటే ఎంతో ఇష్టం

### అందుకే మోకాళ్లతో నడిచి వెళ్లాను

### నటి జాన్వీకపూర్ వెల్లడి

శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ యువనటి జాన్వీకపూర్ కు దైవభక్తి మెండు. తరచూ ఆమె తిరుమల సందర్శిస్తుంటారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని మార్చి 6న స్నేహితులతో కలిసి తిరుమల స్వామి సేవలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఒరీ తాజాగా నెటిజన్లతో పంచుకున్నారు. తిరుమల టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు. ఆమెతోపాటు స్నేహితులు శిఖర్ పహారియా, ఒరీతో కలిసి అలిపిరి నుంచి కాలి నడకన శ్రీవారి సన్నిధి చేరుకున్నారు. మధ్యలో మోకాళ్ల పర్వతం దగ్గర ఆమె కొంతదూరం మోకాళ్లపై నడిచారు. తదుపరి స్వామిని దర్శించుకున్నారు. ఈ విషయాన్ని జాన్వీ స్నేహితులు శిఖర్, ఒరీ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఓ వీడియో ద్వారా చెప్పారు. తిరుమల అడ్వెంచర్ టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు.చెన్నైలోని జాన్వీ నివాసం నుంచి కారులో మూడు గంటలు ప్రయాణించి తిరుపతి చేసుకున్నామన్నారు. అనంతరం జాన్వీ బంధువులతో కలిసి నడక దారిన తిరుమల చేరుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జాన్వీ మాట్లాడుతూ 'ఇప్పటికి 50సార్లు తిరుమల వచ్చి శ్రీవారిని దర్శించుకున్నానని, ఈ దేవాలయం అంటే తనకు ఎంతో ఇష్టమని జాన్వీ చెప్పారు. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. బుధవారం ఈ సినిమా అట్టహాసంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమం అనంతరం జాన్వీకపూర్, ఆమె తండ్రి బోనీ కపూర్, ఇతర చిత్రబృందం రామ్‌చరణ్ నివాసంలో సందడి చేశారు. చరణ్‌తో సరదాగా మాట్లాడారు. దీనికి సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టాలో షేర్ చేశారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com